అమృతాంజనము
60 సంవత్సరములుగా పేరొందినది!

ఆంధ్రపత్రిక

వైద్యరత్న ఆయుర్వేద మహాభృంగరాజ తైలము
వెంట్రుకలనురాలనీయదు తలబాధలనునివారించును

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 43. సంచిక 68 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 8-6-1956 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

319332

ఆంధ్రవిద్యావిధానంలో తెలుగుభాషకు ప్రముఖస్థానం

అణు మహాయుగంలో విదేశాలసేవి లేవు

జెకోస్లావాకియాలో శ్రీరాధాకృష్ణన్ ప్రసంగం: అనుమానాలు తగ్గాలి

లండన్, జూన్ 6: "ఆకాశయానం, అణు విచ్ఛిన్నం మానవుడు నేర్చిన ఆధునికయుగంలో విదేశాలనేవి లేవు. ఒక దేశానికి కష్టాలు సంభవిస్తే, మిగతా దేశాలన్నీ కూడా కొద్దో గొప్పో కష్టాలకు గురికాక తప్పదు. మన బాధ్యతలు పరస్పరాధారభూతాలైనాయి. అంతర్జాతీయ వ్యవహారాల్లో అనుమానాలు కొంత తగ్గాలి. నిస్వార్థం కొంత అధికం కావాలి. శాంతి దృష్టిని అందరం అలవరుచుకోడం అవసరం" అని భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ జెకోస్లావాకియా ప్రధాని ఇచ్చిన విందులో ప్రసంగించారు.

మృత్యువుతో పోరాటం

పాక్ ఓడ ప్రమాదంలో బతికిన వ్యక్తి వర్ణన

ఢాకా, జూన్ 6: "నెలకు ఆహారాలు మృత్యువుతో పోరాడాలి. అయితే స్వప్నమాత్రం తప్పలేదు" అని "బద్రీరాం" నాకు ప్రమాదం నుంచి బయటపడ్డ శ్రీ ప్రియలాల్‌దాస్ చెప్పారు. వీరితో పాటు ఇంకా కొంతమంది ప్రాణాలు దక్కించుకున్నారు.

గత శనివారంనాడు తుఫానులో చిక్కుకున్న యీ నౌక అనూహ్యం సముద్రంలో మునిగిపోయిందనీ, యీ విలయం ఒక్క క్షణకాలంలో జరిగిందనీ శ్రీ ప్రియలాల్ వివరించారు.

ఈ ప్రమాదం లోగడ ప్రకటించిన విధంగా రాత్రిపూట కాకుండా మిట్టమధ్యాహ్నం సంభవించింది.

ఈ శాకలో ఉన్న 204 నుండికీ యిప్పటివరకు అదుగురిని మాత్రం రక్షించారు.

"చుట్టూ జరుగుతున్న యీ ప్రళయ తాండవాన్ని అవగతం చేసుకుంటున్నాను. సోమవారం ఉదయం జాలరులు నన్ను సముద్రంలో నుంచి దండుకు చేర్చటం గూడా గుర్తున్నది.

"తీరం కంటికి బాగా ఆనటంలేదు. అదృష్టవశాత్తు కొంతమంది జాలరివారు నన్ను పొడగట్టారు. వారిని చూడగానే చేయి ఊపాను. వారు నా పాలిటి దేవుళ్లే. మూడిరోజుల్ నన్ను సముద్రంలో నుంచి దండుకు చేర్చటం గూడా గుర్తున్నది.

"తీరం కంటికి బాగా ఆనటంలేదు. అదృష్టవశాత్తు కొంతమంది జాలరివారు నన్ను పొడగట్టారు. వారిని చూడగానే చేయి ఊపాను. వారు నా పాలిటి దేవుళ్లే. మూడిరోజుల్ నన్ను సముద్రంలో నుంచి దండుకు చేర్చటం గూడా గుర్తున్నది.

"నాతోటి ప్రయాణీకులలో కొందరు 24 గంటలసేపు పెనగులాడారు. ఆపైన తట్టు కోలేక పాతాళగర్భంలో చేరిపోయారు." అని తుది కంఠంతో శ్రీ ప్రియలాల్‌దాస్ యీ భీభత్సాన్ని వర్ణించారు.

శ్రీ దాస్‌తోపాటు యీ గండం నుంచి తప్పించుకున్న శ్రీ నూరజ్ మాలీ అనే మరోవ్యక్తి యిలాంటి ప్రకటనే చేశారు.

సంయుక్త సాకా సంస్థ యీ రాత్రి ఒక ప్రకటన చేస్తూ ఈప్రమాదం సంభవించి చాలా రోజులు కావటంవల్ల సముద్రంలో యింత కాలం ఎవరూ జలీవులుగా ఉండి ఉండరనే ఉద్దేశ్యంతో అన్వేషణ యత్నాలను నిరమిస్తున్నామని తెలియజేసింది.

"ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారిని బతికించటానికి యీ రోజుకూడా కృషి జరిగింది. ఇంకా ఎనిమిది శిబిరాలు చిక్కాయి. వీటి ఖచితానికి బెల్లా పేజ్ స్టేట్లు ఏర్పాట్లు చేశారు." అని యీ ప్రకటనలో ఉన్నది.

త్రిపురా సంస్థానంలో 16 మంది మరణం

అగర్తల (త్రిపుర) జూన్ 6: వారం రోజుల నుంచి కురుస్తున్న భారీవానల ఫలితంగా 16 మంది మరణించారు. పశువులు కుప్పలు కుప్పలుగా నశించాయి. వరదలవల్ల పెద్ద పెద్ద వంతెనలు విరిగిపోయాయి.

కె ద్రీ, ఖోవాయ్, సుమారీ, గోమతి నదులు పొంగి ప్రవహిస్తుండటం వల్ల జనము, పశువులు మునిగిపోయాయి.

నష్టం దాదాపు 250 లక్షలవరకు ఉండవచ్చునని అంచనా వేశారు. వరద బాధితులకు ప్రభుత్వం ఆదుకునే పనులు చేయాల్సిన సంకేతం చేయటానికి విశ్రాంతి యించింది.

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్

జూన్ 23 న హైదరాబాదుకు రాక

హైదరాబాదు, జూన్ 6: రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఈనెల 23 వ తేదీని ఇక్కడకు వస్తారని ముఖ్యమంత్రి డా॥ రామకృష్ణరావు చెప్పారు. ఆయన ఇక్కడ బోలారంలోని రాష్ట్రపతి నిలయంలో రెండు లేక మూడు వారాల పాటు బసచేస్తారు.

సికిందరాబాదు నుండి బోలారంకు ఆరు మైళ్లు. ఈ రోడ్డు చాలా చెడిపోయి ఉంది. దీనిని సైనిక అధికారులే బాగు చేసికోవాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తోంది. కాని ఇది పబ్లిక్ వర్క్స్ శాఖ రోడ్డు కనుక ప్రభుత్వమే ఈ రోడ్డును బాగుచేయాలని వారు అంటున్నారు. ఏది ఏమైనా రాష్ట్రపతి వచ్చేవాటికి ఈ రోడ్డు బాగుపడకపోతే, ప్రయాణం సాగడం మాత్రం చాలా కష్టం.

భారతదేశంలో ట్రాక్టర్ల తయారీ

కడంటి (ఇంగ్లండు), జూన్ 6:— భారతదేశంలో ఫెర్గూసన్ ట్రాక్టర్ ఉత్పత్తి అభివృద్ధిని గురించి భారత ప్రభుత్వ వాణిజ్య పారిశ్రామికశాఖతో సంప్రదింపులు పూర్తి అయినట్లు హారిస్ ఫెర్గూసన్ తెలియజేశారు. ప్రాంపర్ మోటార్లు ఉత్పత్తి సంఘం వారి అధ్వర్యంలోని మద్రాసు కర్మాగారంలో ఈ ఉత్పత్తి కొనసాగుతుంది.

అఖిలభారత యువజన కాంగ్రెసు

సమావేశాలకు శ్రీ ఢేబర్ ప్రారంభోత్సవం

హైదరాబాదు, జూన్ 6: ఈ నెల 9 వ తేదీనుండి మూడురోజుల పాటు ఇక్కడ జరిగే అఖిలభారత యువజన కాంగ్రెసు మహాసభలకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్ ప్రారంభోత్సవం చేస్తారు. తిరువాన్కూర్, కొచిన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. గోవిందమీనన్ అధ్యక్షత వహిస్తారు.

సభలను ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేశారు. దేశంలోని వివిధ ప్రాంతాలనుండి 500 మంది ప్రతినిధులు వస్తారనుకుంటున్నారు. రైల్వేశాఖామంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి కేంద్ర ఉపమంత్రులు అబిద్ అలీ, డా॥ సతీశ్ చంద్ర, రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి శ్రీ చెన్నారెడ్డి మొదలైనవారు ఈ సమావేశంలో మాట్లాడతారు.

విదేశవ్యాపారం హెచ్చింది

వాణిజ్యశాఖ నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 6: 1954 లో కన్నా 1955 లో భారతదేశం ఎగుమతులు 41 కోట్ల రూపాయలు అధికంగా జరిగాయి. ఈ విషయాన్ని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ తమ వార్షిక నివేదికలో వెల్లడిచేశారు.

ఈ సంవత్సరంలో 604 కోట్ల రూపాయల పద్దుకు ఇతరదేశాలకు ఎగుమతి అయింది. దిగుమతులు 664 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. 1954లో ఈ దిగుమతులు 616 కోట్లు మాత్రమే. అంటే 1955 లో 1248 కోట్ల రూపాయల ఎగుమతి దిగుమతి వర్తకం జరిగింది. 1954లో 1179 కోట్ల రూపాయల వ్యాపారం జరిగింది.

ప్రభుత్వం దిగుమతి నిబంధనలను జాగ్రత్తగా సడలించడం, ఎగుమతులు మీద కంట్రోళ్లను తొలగించడం, ఎగుమతులను అధికం చెయ్యడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఈ వ్యాపార అభివృద్ధికి కొరకాలైనట్లు ఈ నివేదికలో పేర్కొన్నారు.

1955 లో యంత్రాలు గాని, ఇతర కర్మాగారపాముగ్రిగాని 1954లో కన్నా 24 కోట్ల రూపాయల పద్దుకు అధికంగా దిగుమతి అయింది. వీటికి కోటాలను నియించడంలో ప్రభుత్వం వేగంలో 5 వ పేజీ 6 వ కాలం చూడుడు

వీటి ఉత్పత్తినిగూడా దృష్టిలో వుంచుకుని వ్యవహరించింది. ఇంధనపల్లకీళ్లు, డీజిల్ ఇంజన్లు, మోటారు కార్లు, మందులైన వాటి దిగుమతులు తగ్గాయి. ఇతర యంత్ర సామగ్రి దిగుమతి పెరిగింది.

అవసరమైన ముడి పదార్థాలను, వాటితో చేయబడిన కొంత కొంత సరుకును గూడా ఈ దేశం దిగుమతి చేసుకోవడానికి ఉదారమైన అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అలాటి సరకులలో ప్రత్తి, వార, ఖనిజాలు, కృత్రిమ పట్టు, నూలు, ముడి వున్ని, రసాయనములు, ఎరువులు వున్నాయి. ఇవి అన్నీ పద్దు క్రింద దిగుమతులు పెరగడానికి రైల్వేలకు కొరకలసిన సామానులు, పెట్టెలు, చక్రపు పెట్టెలు, దిగుమతులు ముఖ్యంగా కారణం అయినాయి. పారిశ్రామిక వస్తువులు గ్రిగలో ఖనిజతైలాలు, స్టీల్ ప్లేటు కొగితం, నూలు మొదలైనవాటి దిగుమతులు ఈ 1955 లో తగ్గాయి.

దేశంలో ఆహార ధాన్యాలు పుష్కలంగా పండుతున్నందువల్ల ఈ ఇటీవల తగ్గింది. దేవాలయాల ఆధీనంలోని ప్రాథమిక విద్యాసంస్థలలో సంస్కృతభాష సముద్ధరణకు దేవాదాయ ధర్మాదాయాల శాఖామంత్రి శ్రీ చంద్రమౌళి చాలా శ్రద్ధ తీసుకొంటున్నందుకు చాలా సంతోషంగా ఉన్నది. దేవాలయాల నిధులతో నడిచే పాఠశాలలన్నింటిలో సంస్కృతభాషకు ప్రాముఖ్యం ఇచ్చితీరాలన్నది. దేవాదాయ ధర్మాదాయాల శాఖకు జాదాపు ఇప్పుడొక నిబంధనగా తయారైంది. వీటిలో నన్ని విద్యా సంస్థలను సంస్కరించడానికి కూడా ఆశాఖ ప్రయత్నిస్తున్నారు. నేడు కాకపోతే రేపైనా ఆపరిశోధనా కేంద్రం శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలోకి వస్తుందని ఆశిస్తున్నాను. మద్రాసు తదితర ప్రాంతాలలో ఇప్పుడుంటున్ని సంస్కృతి వ్రాత ప్రతులన్నింటినీ ఆపరిశోధనా

పాఠ్యప్రణాళికను మార్చడానికి ప్రయత్నం

విశ్వకళా పరిషత్తులో, 11 హైస్కూళ్లలో సంస్కృతబోధ

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

కర్నూలు, జూన్ 7: స్కూల్ ఫైనల్ బోర్డుకు చెందిన తెలుగు ఉపసంఘం సిఫార్సు ప్రకారం భాషలకు సంబంధించినంతవరకూ కొద్ది మార్పులతో 1929 వ సంవత్సరం పద్ధతిని అమలులోకి తీసుకురావాలని ఆంధ్ర ప్రభుత్వం సంకల్పించారు. మొట్టమొదటిసారిగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సంస్కృతం ఆనర్సు తరగతులలో ఈయేడు విద్యార్థులను చేర్చుకొంటారు.

ప్రాథమికవిద్యా సెకండరీ పాఠశాలలో స్కూల్ ఫైనల్ తరగతులలో ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు గణితం, సైన్సు గ్రూపులతో ఇంటర్మీడియేట్ తరగతి చదివే సౌకర్యం ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఇది బహుశా విశాలాంధ్రలో జరగవచ్చు.

జిల్లాకొక ఉన్నత పాఠశాలలో సైనా సంస్కృతి భాషాబోధక సౌకర్యం ఏర్పాటు చెయ్యాలని కూడా ప్రభుత్వ ఉద్దేశమని ముఖ్యమంత్రి శ్రీ సెజవాడి గోపాలరెడ్డి వివరించారు.

తెలుగు పండితులతో సమానంగా సంస్కృత పండితులకు ఇకముందు వేతనాలు లభించడానికి వీలుగా సంస్కృత పండితులకు శిక్షణనిచ్చే సౌకర్యం ఏర్పాటుచేయిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

సంస్కృతం, తెలుగుభాషలు రెండింటిలో నిష్ణాతులైన పండితులకు ముందుగానే మూడు సంవత్సరాల అధిక వేతనాలను ఇవ్వమని ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

పోతే తెలుగుబోధించే తరగతులలో ప్రస్తుతం మామూలు తెలుగు, ప్రత్యేక తెలుగు అని రెండు పాఠ్యాంశాలు ఉన్నవి. వీటిలో ప్రత్యేక తెలుగైనా తీసుకోవచ్చు లేదా సంస్కృతమైనా తీసుకోవచ్చునే పద్ధతివల్ల తెలుగు సంస్కృతంలో ఏదీ బాగా రాని పరిస్థితి ఏర్పడి సంస్కృతం తీసుకోడం మానివేస్తున్నారు.

అందువల్ల 1929 పద్ధతిని అమలుజరిపితే మంచిదని ముఖ్యమంత్రి అభిప్రాయం. అయితే సంస్కృతం నేర్చుకునే విద్యార్థులు తెలుగుకూడా కొంతవరకూ నేర్చుకునే అవకాశం కలిపిస్తారు.

తెలుగు ఆనర్సు

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరం సంస్కృతం ఆనర్సు తరగతులలో విద్యార్థులను చేర్చుకుంటారు. రెండు సంవత్సరాలకిందట నే ఆంధ్ర విశ్వకళా పరిషత్తులో ఈ తరగతులను ఏర్పాటు చేశారు కాని ఇంతవరకూ విద్యార్థులను చేర్చుకోలేదు.

సంస్కృతం ఆనర్సు తరగతులలో ఈ సంవత్సరం విద్యార్థులను చేర్చుకుంటున్నామని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యాయులు హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇలా వివరించారు: "ప్రాథమికవిద్యా సెకండరీ పాఠశాలలో కృతీర్ణులయ్యే విద్యార్థులు గణితం, శాస్త్రవిజ్ఞానం అభిమాన విషయాలుగా ఇంటర్మీడియేట్ తరగతిలో చేరి చదవడానికివీలుగా ఈ పాఠశాలలను ప్రభుత్వం సంస్కరించాలనుకుంటున్నాను. సంస్కృతి భాషా బోధనకు సేవలాంచిన పిరియడ్లను తగ్గించకుండా ఈ సంస్కరణ జరుగుతుంది."

"ప్రాథమిక విద్యాపాఠశాలల్లో విద్యనేర్చుకునే విద్యార్థులకు స్కూల్ ఫైనల్ తరగతివరకూ పాఠశాల బుకుసు మినహాయింపు సౌకర్యమిస్తూ ప్రభుత్వం ఇదివరకే ఉత్తరువులు ఇచ్చారు."

"రాష్ట్రంలో సంస్కృత భాషాబోధన జాగుపడింది. సంస్కృతభాషా భాగ్యపాలికి ప్రధానంగా పేదవారికి ఆంధ్ర విద్యార్థులకు కొరకే వచ్చింది. అయితే ఈ కార్యక్రమాలు తక్కువకావడంవల్ల ఆంధ్రలో సంస్కృతభాష నేర్చుకునే వారిసంఖ్య

కలకత్తా వర్షజలంలో అణుశక్తి ప్రభావం

పసిఫిక్‌లో ప్రయోగాల ఫలితంగా వానతెరలు

కలకత్తా, జూన్ 6: మే 21 వ తేదీని కలకత్తాలో కురిసిన వర్షజలంలో, మామూలు విశ్వకిరణ సముదాయం ద్వారా వచ్చే అణుకిరణశక్తికంటే మూడు రెట్లు కనపడిందని విశ్వవిద్యాలయ భౌతికశాస్త్రపరిశోధనాలయాధికారులు తెలుపుతున్నారు.

ఇందుకు మూంట్ బెలో ద్వీపాల్లో మే 16 వ బ్రిటిష్ ప్రభుత్వం జరిపించిన అణుబాంబు ప్రయోగం, మార్షల్ దీవుల్లో మే 20 వ అమెరికన్లు జరిపిన ఉదజని బాంబుప్రయోగం కారణాలని ఈ అధికారులు తెలుపుతున్నారు.

మే 21 వ మూడు తేరలుగా పడిన వర్షంలో మూడుసార్లూ జలంలోనూ, జలంతోపాటువచ్చిన ధూళిలో కూడా అణుకిరణశక్తి ఇంతా కనపడిందిట.

మే 28 న మరో అణ్వస్త్ర ప్రయోగం జరిగింది

టోకియో, జూన్ 6: మే 28 వ తేదీనికూడా బికినీ ద్వీపవలయంలో మరొక అణ్వస్త్రప్రయోగం జరిగినమాట నిశ్చయం అని టోకియో విశ్వవిద్యాలయ పరిశోధనాధికారి ఒకరు కాపుతున్నారు.

అమెరికన్ అధికారులు ఈ విషయాన్ని యాధిపరచనూలేదు అసత్యం అని నిరాకరించనూలేదు.

ఈ రెండోప్రయోగం 28 వ తేదీ ఉదయం 2-56 కి జరిగిఉంటుందనీ, సరిగ్గా ఆకాశమధ్యలోనే ప్రయోగించి ఉంటారనీ జపాన్‌లోని 15 పరిశోధనాలయాల్లో జరిపిన పరిశీలనలను బట్టి నిర్ధారణచేశారు.

పశ్చిమ పాక్ హిందువులను వెళ్లగొట్టడానికి చర్య

కాందిశీకులుగా ప్రకటిస్తూ ఆస్తిని లాగుకొనడానికి ఉత్తర్వులు

బొంబాయి, జూన్ 6: పాకిస్తాన్ ప్రభుత్వం పశ్చిమ పాకిస్తాన్‌లో దాదాపు 700 మంది హిందువులను కాందిశీకులుగా ప్రకటిస్తూ వారి ఆస్తులను సంగ్రహించడానికి పూనుకున్నదని, ఇందువల్ల పశ్చిమ పాకిస్తాన్ హిందువులలో అలజడి ఎక్కువై, వారు భారతదేశానికి తరలివచ్చే వెడదు ఏర్పడుతోందని అఖిలభారత కాందిశీక మహాసభ అధ్యక్షుడు డా॥ ఛోయత్ రాం గిద్వానీ ఒక ప్రకటన చేశారు.

హిందువుల ఆస్తులను పాకిస్తాన్ ఇట్లా లాక్కోడం, హిందువులనక్కడి నుంచి పారద్రోలడానికే అని గూడా ఈ ప్రకటనలో స్పష్టం చేశారు.

ఇందుకు ఉపపత్తులను మాపిస్తూ, అప్పుడే పశ్చిమ పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకులు 10 వేల నుండికి పైగా పాస్‌పోర్టులకోసం దరఖాస్తులు పెట్టుకున్నారని, పశ్చిమ పాకిస్తాన్‌లో 2 లక్షల మంది కంటే అధికం హిందువులు నిధిజ్ఞానంలేరం మిగలేదనీ, ఇప్పుడు వారినిగూడా గెంటి వేయడానికి పాకిస్తాన్ ఘోర ప్రయత్నాన్ని ప్రారంభించిందని డా॥ గిద్వానీ విశదం చేశారు.

"పాక్ ప్రభుత్వ కర్య కొంకతివానికి ఇంతోపేరు. హిందువుల ఆస్తులను ఒక సంతకంతో కొట్టివేస్తున్నారు. హిందువులకు అత్యీటు అవకాశాలు గూడాలేవు. వారిని కాందిశీకులక్రింద ప్రకటించి, ఆస్తులు లాగివేసుకోవడం జరుగుతున్నది. 16 రోజులలో అన్ని ఆస్తులను లాక్కోడానికి ప్రభుత్వం అధికారం హస్తాన్ని ఉపయోగిస్తున్నది.

ఈ ఆస్తులను కొట్టేయడానికి 1948 లో వీరు భారతదేశానికి డబ్బును పంపించారని ప్రభుత్వము పాకు చూపిస్తున్నది. పాకిస్తానీలో 1951 దాకా శరణార్థిచట్టం అంటూ లేదు. ఒక వేళ 1951 చట్టాన్ని కనక కొలనికికూడా వర్తింపజేయడం సబబే అని అంగీకరించినా, భారతదేశంలో అలాటి చట్టాలన్నీ రద్దయిపోయి, రెండుదేశాలలోను పరిస్థితులు మామూలుస్థితికి వచ్చిన ఈ కాలంలో వర్తింపజేయడం ఉచితంగా కన్పించడంలేదు. పైగా 8 సంవత్సరాలపాటు ఊరుకొని, ఇప్పుడు ఈపని చేయబూనడం మూర్ఖత్వం కాకపోయినా, విచిత్రంగా మాత్రం కన్పిస్తున్నది."

"ఈ ఉత్తర్వులు జారీ చేయడంలో కొన్ని సందర్భాలలో కారణాలను మాపించడంలేదు. కొన్ని సందర్భాలలో శరణార్థులుకారు అని అభిప్రాయపడినవారికికూడా ఇవి అందాయి. ఒకసారి తేల్చివేసినవారికికూడా క్రిముఖాలను జారీచేయడం అసభ్యంగా కన్పిస్తున్నది."

"పైగా ఈ ఉత్తర్వులు నిజానికి పాక్ రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నాయి. అయినా ఈ రాజ్యాంగం శరణార్థులకు, శరణార్థుల ఆస్తులకు పట్టరుకొంటట్టే, వీరు ఏశోర్టుకుపోయినా ఏమీ జరుగదు. అయితే హిందువులంతా 8 సంవత్సరాలనుంచి పాకిస్తాన్ పౌరులుగానే ఉంటున్నారు. అందువల్ల తమ్ము ఇట్లా చూడటంకొని, తమకు ఇలాటి నోటీసులు జారీచేయడంకొని తెగదని వాదిస్తున్నారు. కొని పాకిస్తాన్ రాజ్యధర్మం అంటూ ఏమి ఉందికే అందువల్ల ప్రభుత్వం అధికారాంకొరమే ధర్మంగా చెల్లుతోంది. దానితో వీరిఆస్థులన్నీ పోతున్నాయి."

"భారతప్రభుత్వం ఈ విషయమై ఏదో చెయ్యాలి. పాకిస్తాన్‌చేత యీ ఉత్తర్వులు ఉపసంహరింపజేట్లు చూడాలి. ఈ ఉత్తర్వులు న్యాయానికి, ధర్మానికి, మానవీయతకు గూడా విరుద్ధంగా ఉన్నాయి" అని శ్రీ గిద్వాని ప్రకటించారు.

శ్రీ దేశ్‌ముఖ్ దక్షిణదేశ పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 6: భారత ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ ఈ నెల 21 వ తేదీనుండి ఒక నెల రోజులు దక్షిణదేశంలో పర్యటిస్తారు. బొంబాయి, పూనా, కోయంబత్తూరు, ఉదకమండలం మొదలైన, కర్నూలు, మద్రాసులను సందర్శించి జూలై 21 కి ఢిల్లీ చేరుకుంటారు.

నేతాజీ మృతి విచారణ

కలకత్తాలో నల్లజండాల ప్రదర్శన

కలకత్తా, జూన్ 6: నేతాజీ మృతి విచారణ సంఘం టోకియోనుండి నేడు ఇక్కడకు చేరింది. ఈ సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, నల్లజండాలతో కొంతమంది ప్రదర్శనలు నిర్వహించారు. నేతాజీ ఇంకా జీవించి ఉన్నాడనే ఈ ప్రదర్శకులు నమ్ముతున్నారు. ప్రస్తుత శ్రీ మహమ్మద్ ఖాన్ సంఘాన్ని రద్దుచేసి, ప్రముఖ న్యాయవాది శ్రీ రాధాబినోద్ పాల్ అధ్యక్షుడుగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని వీరు నినాదాలు చేశారు.

ఈ సంఘం ఇక్కడ 8, 9 తేదీలలోను, ఢిల్లీలో 17 వ తేదీనా విచారణ జరిపి, ఈ నెలాఖరున కేంద్రానికి నివేదిక సమర్పిస్తారని తెలుస్తోంది.

న్యూఢిల్లీ, జూన్ 6: సుమారు ఒక టిన్నర లక్షల టన్నుల పంచదారను అమ్మకానికి విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది. దీనితో గత నవంబరునుండి ఎనిమిది లక్షల టన్నుల పంచదార విడుదలచేసి పట్టవుతుంది. సుమారు మరో రెండు లక్షల టన్నుల పంచదారను దిగుమతి అయిన చరకు నుంచి విడుదల చేస్తారు.

పాఠశాలలను ప్రభుత్వమే నిర్వహిస్తూ జీతాలు పెంచాలి

గుంటూరు జిల్లా ప్రాథమిక ఉపాధ్యాయ సభ విజ్ఞప్తి

గుంటూరు, జూన్ 7: నెల్లూరుజిల్లాలో మాదిరే, మిగతా జిల్లాలలో గూడా, వ్యక్తుల యాజమాన్యం రద్దుచేసి, ప్రాథమిక పాఠశాలలను, ప్రభుత్వం స్వాధీనంచేసుకొని నిర్వహించాలని, కేంద్రప్రభుత్వ సూచన ప్రకారం ఆంధ్ర ప్రభుత్వం ప్రాథమికోపాధ్యాయుల జీతాలు పెంచాలని, గుంటూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ మహాసభలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

జిల్లాబోర్డు పురపాలక సంఘాల ఆధ్వర్యాన నడిచే పాఠశాలలోని ఉపాధ్యాయుల ఉద్యోగవయోపరిమితిని 60 సంవత్సరాలకు పెంచాలనీ, ద్వితీయ ప్రణాళికలో, వయోజన పాఠశాలల అభివృద్ధికి, ఆంధ్ర ప్రభుత్వం తగిన సహాయం చేయాలని కూడా తీర్మానాలు చేశారు.

ఈ మహాసభ మొన్న సాయంత్రం హిందూ కళాశాల గ్యాలరీ హాలులో, శ్రీ కె. వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. సహకారశాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్య, మహాసభ ప్రారంభిస్తూ, విద్యావిధానంలో పదేపదే మార్పులు ప్రవేశపెట్టడం వాంఛనీయం కాకపోవడమేగాక, ప్రమాదకరమని, యిరిరంగాలలో మార్పు యొక్క ప్రభావం తాత్కాలికమేగాని, విద్యారంగంలో, ఒకతీరం వరకూ ఉంటుందని, హెచ్చరించారు. విద్యారంగంలో కృషిచేసే వారందరూ బాగా యోచనచేసి, ఒక నిర్ణయం మీద మార్పు తీసుకొనవలాలి అని సలహా యిచ్చారు.

"నేడు విద్య స్థాయిపడిపోవడానికి ఉపాధ్యాయులతో పాటు, పిల్లల తల్లిదండ్రులు కూడా బాధ్యులే. ప్రతి తండ్రి ఒక ఇన్‌స్పెక్టరుగా భావించుకోవాలి. అప్పుడుగాని, ఉపాధ్యాయులలోని లోపాలుకొని, విద్యాశాఖ నిర్వహణకిబ్బందిలోనిలోపాలు కొని తొలగించుటకు వీలుకాదు. పిల్లల భవిష్యత్తు అంతా ఉపాధ్యాయుల మీద చేతుల ముడుచుకొని కూర్చోకూడదు" అని శ్రీ సంజీవయ్య అన్నారు.

తమ కొందికోలం ఉపాధ్యాయుడుగా పనిచేశానని చెబుతూ, తన అనుభవాలను వివరించి, ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు. ఉపాధ్యాయుడు తన్ను తాను సరిదిద్దుకొని, విద్యార్థులకు ఆదర్శప్రాయుడై, పర్పిన వర్తనలో జీవితవిధానంలో, విద్యార్థులకు ఒక నూతన చైతన్య ప్రభోదం కల్పించాలి." అని సలహాయిచ్చారు.

అధ్యక్షులు శ్రీ వెంకటరెడ్డి ప్రసంగిస్తూ యిలాఅన్నారు. "నేటి విద్యాస్థాయిపడిపోణానికి సర్వత్రా అంగీకరించినవిషయమే. ఏ విద్యావిధానం ప్రవేశపెట్టినా, ఏ మార్పులు తెచ్చినా, పిల్లలబోధనలో కొన్ని ప్రాథమికమైన ముఖ్యాంశాలు గమనించితీరాలి. అందులో ముఖ్యమైనది జ్ఞాపకశక్తిని అభివృద్ధిచేసే, మనసం. మానవికాసానికి అన్నిరంగాలలో, యీ మనసం, యీ జ్ఞాపకశక్తి అత్యంత ప్రధానం. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వము, పరిపాలనా యంత్రాంగాన్ని నడుపుటకు తగిన మనుష్యులను తయారుచేయడమే ఉపాధ్యాయునికి, విద్యావిధానానికి పరమావధి. కాని స్వతంత్ర భారతంలో, నూతన సమాజ నిర్మాణానికి ఎంతో మార్పు అవసరం. అట్టి మార్పు తెచ్చుటకు తగిన శిక్షణ ప్రాథమికోపాధ్యాయునికి అవసరం. అందువల్ల, ప్రభుత్వం, ప్రతి ప్రాథమికోపాధ్యాయునికి, ఒక ఆరు మాసాలపాటు శిక్షణ తరగతులు నిర్వహించడం మంచిది."

ప్రాథమికోపాధ్యాయుల తరఫున

5 వ పేజీ 6 వ కాలం చూడుడు

జయ ట్యుటోరియల్ కాలేజి
కొల్లూరు (గుంటూరు జిల్లా)
పునః ప్రారంభము 11-6-1956
ప్రిన్సిపాల్—శివలెంక వీరభద్రయ్యగారు B. A. B. Ed.
ఆంధ్ర, మెట్రిక్ (సెకెండరు & మార్చి) S. S. L. C. — (అబ్బాయిలు & మార్చి) విద్యార్థులకు శిక్షణ యివ్వబడును.
మెట్రిక్ దిగువ తరగతులగూడా గలవు.
లేబరేటరీ, హాస్టలు సౌకర్యములున్నవి.
వివరములకు 4 అణాల తపాలా బిళ్లలు పంపవలెను.
కె. కుటుంబరావు, కార్యదర్శి.

విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు నుద్రాసుపిడావు నసుపరించితాక!

పవిదాక్ పండిత ఉద్గాత్త శర్మ, వైద్య వాచస్పతి ప్రసంచ ప్రఖ్యాత "నవరత్నాలు" తయారు చేసిన వారు ఇండియాలో వి ముఖ్య నగరాలకు ప్రతినెలవిచ్చేవెదిత

* విశాఖపట్నం *

ప్రతినెల 10 మ॥ 2 నుండి సా॥ 7-30 వరకు గ్రీన్ లాండ్సు హోటలు. ఫోన్ : 682

* రాజమండ్రి *

ప్రతినెల 11-వ తేది కాంటినెంటల్. (ఉ॥7-30 నుండి సా॥4వరకు)ఫోన్.22-A.

* విజయవాడ-2 *

ప్రతినెల 12 తేదీ, పెరీకిలోటలి. సుమంగళి బిల్డింగ్. గాంధినగర్. ఫోన్ : 286

* గుంటూరు *

ప్రతినెల 13-వ తేదీ. ఉదయం శ్రీ కృష్ణ భవన్ నేషనల్ రోడ్డు ఫోన్ : 181

* మదరాసు *

ప్రతినెల 14, 15 అంబాసిడర్ హోటల్ 151 మౌంట్ రోడ్. ఫోన్ : 86923

* హైదరాబాదు *

ప్రతినెల 29 తేదీ రాజ్‌మహల్ హోటల్, కింగ్ కోఠీరోడ్. ఫోన్ : 5591.

సంప్రదింపు వేళలు: ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు సా॥ 4-0 నుండి రాత్రి 7-30 వరకు విలువైన సలహా బ్రాందుడు వేళలుదప్పకుండుటకు మానంలో వెళ్లుదుడు.

"నవరత్న కల్పి" వాడండి

వక్రాలు మాలిన్యాలు మూర్ఖాలు విగిరాలు వచ్చులు, గోమేధికములు, నీలమణులువైగిరా కొమ్మిది విలువగలరాళ్లు కలసినది

నరములు బలహీనత, అజీర్ణవ్యాధులు, బోదకాలు, భగందరము, బొల్లి, నాడీ వ్రణము,మూలవ్యాధి,ఉబ్బసం,రక్తదోషం దీర్ఘవ్యాధులు నూర్నవ్యాధులు పోగొట్టి పూర్ణారోగ్యం ఇచ్చుటలో సాటిలేనిది.

బెంగుళూరు, మైసూరు, కోయంబత్తూరు, సేలం, పాండిచ్చేరి, కుంబకోణం, తంజావూరు, తిరువిసాపల్లి, మదురై, తిరునల్వేలి, తిరువేంద్రం, కొట్టాయం, ఎర్నాకులం, కాలికట్టు క్యాంపుల అధికులకు ఉచిత లిటరేచరులు వ్రాయండి.

NAVARTNA KALPA PHARMACY
Jullundur City, (India)
Grams Navratna

కావలి డి.ము. కోర్టులో O. S. 4/56.

వాదులు : కె. చంద్రమౌళి శెట్టి, కంపెనీవారు.

ప్రతివాదులు : 1. పాలగిరి బాబూ సాహెబు, 2. పాలగిరి నబీసాహెబు, 3 పాలగిరి పక్కీర్ సాహెబు, 4. పాలగిరి ఖాదరుసాహెబు.

1 to 4 ప్రతివాదుల సాకిన్-రంగన్న గారి గడ్డ, వాయిల్ పాడు తా॥, చిత్తూరుజిల్లా.

ఈ నెంబరున వాదులు ప్రతివాదులు మీద దావా వేసినందుకు ప్రతివాదులకు నోటీసు నిమిత్తం 11-6-56 తేదీకి వాయిదా వేసినారు. వాయిదారోజు కోర్టుకు హాజరయి ప్రతివాదులను మీరు ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షముమందుతీర్పునించబడును.

యం. కిష్టమూర్తి, వాదుల అడ్వకేటు.

చేలము నోటీసు

కర్నూలు జిల్లాబోర్డునకు శిరువెళ్ళ తాలూకా పాతకందుకూరు గ్రామంలో నున్న 51-93 ఎకరముల భూములను 1866, 1867, 1868 ఫసలీలో పంటల్ రములకు సాగు చేసుకొనే వాక్కు పాతకందుకూరు గ్రామంలో 18-6-56 తేదీన బహిరంగముగా చేలము వేయబడును. చేలము షరతులు, వగైరా వివరములకు బనగానపల్లెలోని కర్నూలు జిల్లాబోర్డునకు వ్రాసి తెలుసుకొనవచ్చు.

కె నరసింహరాజు,
For స్పెషల్ ఆఫీసరు.
కర్నూలు జిల్లాబోర్డు ఆఫీసు,
బనగానపల్లె, 3-6-56.

ప్రకటన

నేను వార్డులోంటుల కోళ్లపూడి, రత్తయ్య బగయిరాల తరఫున ఆంధ్ర పత్రికలో 3-6-56 తేదీన 2 వ పేజీలో వేయించిన ప్రకటనలో దావానాహెబు వారసులు అందరు సరియైనవారని 31-3-55 తేదినాటికి కంపెనీకి రు. 22247-9-0లు బకాయిపడి యున్నట్లు ప్రచురణ పరచుట పొరబాటున వ్రాయబడినది. వాస్తవ యీ క్రింది విధముగా సరిచేయవలెను. "31-3-55 తేదినాటి కెపిటల్ మెంటు ప్రకారము దావానాహెబు వారసులు బాకీలేరు కాని తమ్మునున్నా, దరిమిలపగుళ్లు గుర్తు పడితో సహా యీ రోజుకురు. 22247 9-0లు అయినది." పిల్లుట్ల హనుమంతరావు, అడ్వకేటు. బాపట్ల, 3-6-56.

శ్రీ సంస్కృత విద్యాదాన సమాజమువారి సంస్కృత మాధ్యమిక పాఠశాల, కర్నూలు.

కావలయును

ఈ క్రింది ఉద్యోగములకు అర్హులు అభ్యర్థులు కావలయును (1) హెడ్ మాస్టరు - B. A. B. ed. సంస్కృతమందు బోధనార్హత, పరిపాలనానుభవము ఉండిన మంచిది (2) ఫిజికల్ డైరెక్టరు ఇన్స్ట్రక్టరు. (3) సంస్కృత పండితుడు (శిరోమణి లేక విద్యాప్రవీణ). గవర్నమెంటు స్కూలు సర్టిఫికేటు జీతము అలవెన్సులు ఇవ్వబడును.

పనే ఉద్యోగములో ప్రవేశించినయెడల గుండెవలెను. అర్హులు వెంటనే లోగా చేరవలెను.

ఇన్. కృష్ణమూర్తులు,
కరస్పాండెంటు.

భీమవరం మున్సిపాలిటీ

పెండ్రుతోటు

15-6-56 వ విద్యాసంవత్సరము 12 గం. వరకు రు. 28630/-ల విలువగల పోస్టు తిదితర పనులకు కమీషనరుగారిచే సీల్డు టెండర్లు తీసికొనబడును. రు. 100 కి రు. 5/-ల చొప్పున టెండరు డిపాజిట్సు కట్టవలెను. టెండరు మరియు మున్సిపలు ఇంజనీరుగారుండి పొందవచ్చును.

తోటమూరి రంగారావు,
కమీషనర్.

రావలెను

తెనాలి, తాలూకా హైస్కూలు నకు క్రింద వివరించిన ఉద్యోగములకు కరెస్పాండెంటుగారిచే వివరిత్తులు కోరబడుచున్నవి.

1. బిఎసి (సైన్సు) బిఇడి,ఆనర్సుంటు
2. బిఏ (లెఖలు) బిఇడి ఆనర్సుంటు
3. యోగ్యతలుగల తెలుగు పండితులు
4. టికాంక్షేక. అకౌంటెంటు : ఎస్. ఎస్. ఎల్. సి ఎలిజిబిలిటీ, టైపార్టుమెంటల్ అకౌంట్సు పాసులలో పరీక్ష అయివుండుట అవసరము.

లోకల్ బోర్డుస్కేలు జీతము.

ప్రారంభపు జీతము, యోగ్యతలు, క్షేర్వీసును బట్టి యివ్వబడును. దరఖాస్తుదారులు దరఖాస్తులను తమ స్వంతి వస్తారితో వ్రాస్తూ, 12-6-56 తేదీలోగా కరస్పాండెంటుగారి ఆఫీసునకు చేరులువిధ పంపవలెను. పదరు దరఖాస్తునకొక కాపీ జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసరు, నాకు గుంటూరు, గుంటూరు వారికి కూడా పంపవలెను.

కరెస్పాండెంటు,
తాలూకా హైస్కూలు, తెనాలి.

రెపల్లె డి. ము. కోర్టులో
O. S. 330/55

వాది: సర్దార్ ఖాన్.

ప్రతివాది: సయ్యదు మదార్ సా సయ్యద్ అబ్బాసాహెబు కుమారుడు సయ్యద్ మదార్ సా, నివాసి పరప్పపేట్ వీధి, మద్రాసు.

ఈ నెంబరు వాది పెయింటు పరిహారములు నిమిత్తం దావా చేయగా ప్రచురణ ద్వారాను కోర్టు ద్వారాను నోటీసుల నిమిత్తం 16-6-56 వ తేదికి వాయిదా వేసినారు గాన ప్రతివాది కోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల పరోక్షము మందు విచారించి తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

గోరి సేని. రామనాథం, బి.ఏ.,బి.ఎల్.,
వాది వకీలు, రేపల్లె.

ఆంధ్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్

ఆంధ్ర మినిస్టీరియల్ సర్వీసులోని ఆంధ్ర స్టేట్ లెజిస్లేచర్ శెక్రటేరియట్ నందు రిపోర్టర్లుగా నియామకము.

ఆంధ్ర మినిస్టీరియల్ సర్వీసులోని ఆంధ్ర స్టేట్ లెజిస్లేచర్ శెక్రటేరియట్ నందు రిపోర్టర్లుగా క్రింది ఉద్యోగములలో నియమింపబడుటకు 1956 జూలై 6 వ తేదీ సాయంత్రం 5 గంటలవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఉద్యోగముల సంఖ్య

తెలుగు రిపోర్టర్లు	5
ఇంగ్లీషు రిపోర్టర్లు	1

యోగ్యతలు : క్రింద వివరించిన లేక అందుకు సమానమైన ఇండియా లేక విదేశీయ యోగ్యతలు కలిగివుండవలెను.

(ఎ) కనీసపు సామాన్య విద్యా యోగ్యతలు.

(బి) I. తెలుగు రిపోర్టర్లు: తెలుగు షార్టుహాండు, హైయ్యర్ గ్రేడ్ లో గవర్నమెంటు టెస్టు కలుపరీక్షలందు ఉత్తీర్ణులై యుండవలెను.

II. ఇంగ్లీషు రిపోర్టర్లు : ఇంగ్లీషు షార్టుహాండులో 180 పదముల ప్రాక్టికల్ పరీక్షయందు కనీసపు వేగము కలిగిన గవర్నమెంటు టెస్టు కల్ పరీక్షయందు ఉత్తీర్ణులై యుండవలెను.

(ii) గవర్నమెంటు టెస్టు కల్ పరీక్షలలో టైపురైటింగు హైయ్యర్ గ్రేడ్ పరీక్ష అయివుండవలెను.

గవర్నమెంటు టెస్టు కలు పరీక్షలలో టైపురైటింగు హైయ్యర్ గ్రేడ్ పరీక్ష అయినవారు లభింపకున్నచో, 1933 జనవరి 1 తేదీకి తరువాత లోయర్ గ్రేడ్ పరీక్షయందు ఉత్తీర్ణులైయున్న అభ్యర్థుల దరఖాస్తులు ఆలోచనకు తీసికొనబడును.

భాష : తెలుగు లేక ఉర్దూయందు తగిన ప్రవేశము.

వయస్సు : 1-7-1956 నాటికి 25 సంవత్సరములు.

అభ్యర్థులకు కమిషనువారు యిచ్చియున్న పరీక్షలలోని 4 మరియు 11 ప్యారగ్రాఫులలో, వయోపరిమితిలో యేయే తేగలవారికి తగ్గింపులు చూపబడినవో వివరింపబడియున్నవి. పార్టిక్యులర్ కాండిడేటులు, హైస్కూలు నుండి 1950-51 లో తగ్గింపబడినవారు, పీరికి వయో పరిమితిలోను, విద్యా యోగ్యతలలోను, కొంతవరకు తగ్గింపులు చూపబడివున్నవి.

తెలుగు షార్టుహాండులో నిమిషమునకు 80 పదముల ప్రాక్టికల్ పరీక్ష ఫలితమునుబట్టి తెలుగు రిపోర్టుల పనికి నియామకము జరుగును.

జీతము : నెలకు రు. 200-10-400 పూర్తి వివరములు, దరఖాస్తు ఫారాలు శెక్రటరీ, ఆంధ్ర పబ్లిక్ సర్వీసు కమిషన్, కర్నూలు, వారివండి యేఉద్యోగమునకు సంబంధించిన దరఖాస్తు కావలసో తెలియపరుస్తూ, స్వంత అడ్రసు వ్రాసి, తగినంత పోస్టు బిళ్లలు అంటించిన కవరు పంపిన పొందగలరు. పైన తెలిపిన కవరు పంపనివారి ఉత్తరములై రోత్తి చర్య తీసికొనబడదు.

షరా : స్వంత అడ్రసుగల కవరు కనీసము 9" పొడవు గలిగి ఒక అణా విలువగల పోస్టేజి అంటించి యుండవలెను.

పంచాయతీ ఎన్నికలు

శ్రీకాకుళం తాలూకా

శ్రీ కూర్మం

తిరుమల పెద్దింటి అప్పలాచార్యులు. కోరాడ రాజారావు, కోరాడ లక్ష్మణరావు, తిండ్యాల పీలయ్య, యాగాటి నాయుడు, కోరాడ మూరయ్య, యల్. వి. అప్పారావు, నక్కల చిన్నయ్య, గొల్లి చంద్రశేఖరగారలు.

పత్తివలస

పెద్ద అప్పయ్య, కొమర చిన్న నారాయణ, గోరికొన సత్తియ్య, మైలపల్లి మానేసు, మైలుపల్లి ఎర్రయ్య, నేర్లి తాతియ్యగారలు.

కళింగపట్నం

మద్ది నారాయప్పడు, దుంపకవి లింగం, మూలాడి కృష్ణమూర్తి, పొట్నూరు వీరాస్వామి, పొట్నూరు సూర్యనారాయణ, మద్ది ధర్మారావు, మెలిపర్తి కొర్రప్పమరియు పప్పు అప్పన్నగారలు.

సాలూరు తాలూకా

కన్నమ్మపేట

మాదపి పాపారావు, పత్తివారాయణ, బలగ అప్పలస్వామి, సూపుడి సర్వింగాదు, మురిపిల అప్పలస్వామి మరియు నల్లా సీతారామస్వామిగారలు.

రామభద్రపురం

మద్దుల పల్లినారాయణ, పి. హెచ్. అప్పలనాయుడు, యం. సూర్యనారాయణ, పసంతెల రామమూర్తి, గుళపల్లి అప్పలస్వామి, యం. సూర్యనారాయణ, పి. పోతినాయుడు, చింతిల రాములు, రాజేటి ముసలయ్య.

మక్కువ

కోయ్యూరు రామస్వామి, బరాటం కాశయ్య, మాదుగుల పాపారావు, బరాటం రామన్నశ్రేష్ఠి, కోన ఆదినారాయణ మరియు నడిమింటి కామేశ్వరరావుగారలు.

శిరువెళ్ల తాలూకా

ఆళ్ళగడ్డ

తొమ్మంద్రు లక్ష్మయ్య, వెంకటపతి గుప్త, కె. పోలిరెడ్డి, పోముల వెంకట సుబ్బారెడ్డి, ఓబులరెడ్డి, యం. కోనాలయ్య జానపగారలు.

పెద్దచింతకుంట

రామిరెడ్డి, పెద్దబాలరెడ్డి, బందు సాహెబ్, యం. నాగిరెడ్డి, బబన్న ఎ. రామసుబ్బారెడ్డి, యాల్లూరు ఓబన్న గారలు.

శ్రీరంగాపురం

నరసింహుడు, చందూరు నర్సిరెడ్డి, యిల్లూరు సుబ్బ నరసింగరావు, కొత్తన్న పెద్దపల్లి యల్లారెడ్డి, బసన్న, చిన్న మల్లయ్య గారలు.

ఎల్లవత్తుల

వై. వీరారెడ్డి, పెద్దనాగన్న, తేలారి సోరయ్య, ముల్లా ఖాసిం సాహెబ్, జి. నర్సిరెడ్డి, బాలవరసన్న, ఓబులం సుబ్బన్న గారలు.

మహాదేవపురం

కె. సోమన్న, చిన్న నాగన్న, కె. వి. నరసింహులు, యస్. నాగిరెడ్డి, వై. పెదవెంకటరెడ్డి, జి. రామిరెడ్డి, ఓబన్న గారలు.

సాలూరు

20 స్థానాలకు 60 మంది దాఖలు చేశారు. 15 మంది ఉపసంహరించుకున్నారు. 16 వ వార్డులో శ్రీ గొర్రెల అప్పలస్వామి, 15 వ వార్డులో శ్రీ గొర్రెల పరదేశినాయుడు ఎన్నికయ్యారు.

అనంతపురం

21 వార్డులలోని 24 స్థానాలకు 96 మంది దాఖలుచేశారు. 39 మంది ఉపసంహరించుకున్నారు. ఒక్కరూ పోటీ లేకుండా యింటివరకు ఎన్నికకాలేదు.

చిత్తూరు

15 వవార్డునుంచి జనాబ్ ఇబ్రహీం సాహెబ్ పోటీ చేయవచ్చని కలెక్టరు తీర్పు యిచ్చినందున ఎన్నికోద్యోగి తీర్పు రద్దయింది. వీరికి శ్రీ జానకి రామన్ ప్రత్యర్థి.

ఒంగోలు

శ్రీ వర్ధ వెంకటప్పయ్య 4 వ వార్డు నుంచి పోటీలేకుండా ఎన్నికయ్యారు. 15 వార్డులలో 39 మంది పోటీ చేస్తున్నారు.

కాళహస్తి

కాళహస్తి, జూన్ 5: గ్రామపంచాయతీకి అధ్యక్షుడుగా శ్రీ జయరాం రావ్ ఆర్. పవర్ ఎన్నికయ్యారు.

రాజంపేట

జనాబ్ షేక్ ఆదంసాహెబ్ పంచాయతీ అధ్యక్షుడుగా ఎన్నికైనారు. ఆరెం అన్నయ్యగారు వారిని సత్కరించారు.

కొమరవోలు

కులుకూరి పెదసుబ్బయ్య, షేక్ కాశింసాహెబ్, రావినూతల వెంకటరామయ్య, చిన్నాపుల రంగయ్య, ముత్యాల చిన సుబ్బారెడ్డి, కంగుల వెంకటరెడ్డి, వి. వారాయణరెడ్డి, వరంరెడ్డి చివనాగిరెడ్డిగారలు.

అకవీడు

మార్టగండ్ల చినరంగయ్య, పుప్పల రేపయ్య, పరుచూరి రామయ్య, పాతరెడ్డి సుందరయ్య, మాగా పిచ్చిరంగారెడ్డి, బొల్లవరం బాలయ్య, ఆవికొళ్ళ బాలరంగారెడ్డి, మారా రంగారెడ్డి గారలు.

జల్లివారి పుల్లలచెరువు

పగడాల శాయిశెట్టి, పిరాన వెంకటస్వామి, రావూరి రంగయ్య, పయిటి వెంకటరెడ్డి, పసుం వంకరంగయ్య, పగాని గోపాలఖాన్, చింతల జోసెఫ్ గారలు.

చిన్నకంభం

నల్లి ముసలయ్య, పరిపసు పుణ్యాద్రి, ఉమ్మడిరపయ్య, సిర్రం చిన పీచయ్య ఇంటి సుబ్బయ్య, సయ్యద్ ఖాసిం సాహెబ్, గడ్డం పీరయ్య, పీకల పాపయ్యగారలు.

పూసలపాడు

చుంతల చిన్నారెడ్డి, తిమ్మిసేని వెంకటరెడ్డి, శ్రీరంగాపాలెం, రూపా వెంకటరెడ్డి, ఆవుల వెంకటరెడ్డి, అయితా తిరుమలదేవుడు, మర్రుల వారాయణరెడ్డి, తిమ్మిసేని పెద్దిరెడ్డిగారలు.

తురిమెళ్ళ

చెలరాండ వెంకటరంగయ్య, పసుదాల బుసయ్య, లింగం వారాయణ, చంగల సెమిలయ్య, చింతంరెడ్డి కోటిరెడ్డి, చిన్నపిచ్చిరెడ్డి, కొత్తర్ల చిందన్న, పిడతల బసిరెడ్డిగారలు.

చోళ్ళపాడు

బత్తిని రామయ్య, మోదాల సుబ్బరాయుడు, పులి చిన్నబ్బి, షేక్ కాశింపీర, పెడింపరం రంగయ్య, పువ్వాడి రామయ్య, బదరీ రామిరెడ్డిగారలు.

బెస్తవారిపు పేట

మట్టా వెంకటసుబ్బయ్య గుప్త, ఎం. ఎడ్వర్డు, కందిగట్ల పెద్ది వెంకటసుబ్బయ్య, కపుపంట చినకొనింపిరా, సక్కొ చినపురవయ్య, అక్కిపల్లి చినహుస్సేన్, పోపా కాశెయ్య, షేక్ అల్లీపీరా సాహెబ్ గారలు.

కాకర్ల

కె. వీరారెడ్డి, వారు బాలిరెడ్డి, ఏరుకపోలిరెడ్డి, కొప్పుల మూరయ్య, దంగుగ పోతురెడ్డి, బొగ్గు యర్రారెడ్డి, యశిమాల పుల్లయ్య, ఎన్నా చిన్నయ్య గారలు బోటీ లేకుండా యెన్నికయ్యారు.

జగ్గడిగుంటపాలెం

తెనాలి తాలూకా జగ్గడిగుంటపాలెం పంచాయతీకి ఈ దిగువ సభ్యులు ఎన్నికైనారు. శ్రీయుతులు కరెటి బాపయ్య, రెడ్డి రుశియ్య, తాటి శివయ్య, దోట్టక పెద అప్పయ్య, రెడ్డి కోటయ్య, ముద్రబోయిన చింపిరయ్య గారలు.

కంచర్లపాలెం

తెనాలి తాలూకా కంచర్లపాలెం గ్రామ పంచాయతీకి ఈ దిగువ సభ్యులు ఎన్నికైనారు. శ్రీయుతులు బుల్లా రాఘులు, చుక్కపల్లి వరదయ్య, పోలి రంగయ్య, కరివంపు లూథర్, గాలి వెంకటేశ్వరరావు, రాళ్ళపల్లి కోటేశ్వరరావుగారలు.

తాడేపల్లిగూడెం తాలూకా

తాడేపల్లిగూడెం తాలూకా పిల మిల్లి గ్రామపంచాయతీకి ఈ దిగువ సభ్యులు ఎన్నికైనారు.

శ్రీయుతులు చెరుకూరి రామన్న కంబంపాటి కొండయ్య కలకొండ వీరభద్రరావు ఉసుమర్తి అర్జయ్య కిక్కిశెట్టి వెంకటరత్నం కొక్కిరపాటి ముసలయ్య కొక్కిరపాటిచిన్నయ్యగారలు.

ఉప్పాకపాడు

తాడేపల్లిగూడెం తాలూకా ఉప్పాకపాడుగ్రామ పంచాయితీకి ఈ దిగువ సభ్యులు యెన్నికైనారు: శ్రీయుతులు రాకుర్తి పోతురాజు, మంచాల గంగరాజు, మారిశెట్టి రంగారావు, గంటచిన అప్పన్న, మాకొసు బుబ్బయ్య. ముత్యాల సుబ్బారావు, దొడ్డిగర్లి ముత్యాలు గారలు.

వెలగపల్లి

తాడేపల్లిగూడెం తాలూకా వెలగపల్లి గ్రామ పంచాయితీకి ఈ క్రింది సభ్యులు యెన్నికైనారు: శ్రీయుతులు జూపల్లి వెంకటయ్య, జూపల్లి బుచ్చెయ్య, పేదపరపు భాస్కరరావు గంటా వెంకయ్య, దద్దివాల మునేశ్వరరావు, యెర్రంశెట్టి అంజనేయులు గారలు.

పిప్పర

తాడేపల్లిగూడెం తాలూకా పిప్పర పంచాయితీకి ఈదిగువ సభ్యులు ఎన్నికైనారు: శ్రీయుతులు తుమ్మల పల్లి సత్యనారాయణమూర్తి, పమ్మి వెంకట నరసింహశాస్త్రి, కొలను వాడమారిరాజు, ఇందుకూరి సూర్యనారాయణరాజు, ఇపర్తిగమాయేలు, ఇందుకూరి నారాయణరాజు, అల్లూరి సత్యనారాయణరాజు,అనమరిపల్లెయ్యగారలు.

మలయాళం భారత వైద్యులు

కోవాలాలంపూర్, జూన్ 6: మలయాలో వైద్యులకొరత మరీ అధికంగా ఉన్నందువల్ల కొందరు అధికారులు స్వయంగా భారతదేశం వచ్చి త్వరలో 25 మంది వైద్యులను తీసుకు వెడతారు.

అప్పటికే మూడేళ్ల నియామకం పరతుపై 30 మంది వైద్యులన్ని నియమించారట. వీరు త్వరలోనే మలయాలో చేరుతుంటారు. మలయాలో దాదాపు 100 మంది వైద్యులు తిరుగుతూ ఆపసరంట.

మలయా దేశస్థులైన వైద్యులు తూర్పు కోస్తా జిల్లా ప్రాంతాలకు పోవడంలేదట. పైగా కుష్ఠు, పిచ్చి ఆస్పత్రులలో పనిచెయ్యడానికి ఇష్టపడంలేరు.

"నిజంగా భారతదేశ వైద్యులనుకూడా తీసికొంటే మీ పని చెయ్యగలమా మాకోసం లేరు" అని మలయా ఆరోగ్య శాఖమంత్రి అన్నారు.

రాయలసీమ ఇంటర్ ఫలితాలు

వాల్తేరు, జూన్ 6: ఆంధ్ర విశ్వవిద్యాలయం తిరుపతి, మద్రాసు విశ్వవిద్యాలయం రాయలసీమ ప్రాంతపు ఇంటర్మీడియట్ విద్యార్థులకు, నార్మల్ ఎగ్జామినేషన్ లో జరిపిన పరీక్షలలో యీ దిగువ రిజల్టు సెంట్రల్ కళాశాలల విద్యార్థులు ఈ తీర్థరాలు వారు

ప్రథమ శ్రేణి : ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు

ద్వితీయ శ్రేణి : ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

తృతీయ శ్రేణి : 276 మార్కు పొందు 1

1 5 8 10 11 14 16 18 20 22 28 30 31 32 34 37 39 40 41 42 183 86 90 92 93 200 04 07 08 13 11 20 21 22 23 27 33 40 41 44 47 48 53 56 57 63 74 81 91 401 03 06 07 10 11 20 21 24 27.

పొందు 11

1 3 4 45 46 47 48 52 183 264 66 67 69 70 72 93 94

పొందు 111

53 54 58 59 60 61 63 65 67 73 77 84 85 86 88 90 91 92 94 95 96 97 98 100 01 02 04 05 07 08 09 10 11* 12 13 14 16 19 21 22 24 27 29 31 32 33 36 40 41 48 49 56 57 63 65 67 68 71 77 79 81 85 90 93 208 13 14 16 18 20* 22 23 28 32 64 67 69 73 74 97 304 06 07 12 14 24 34 35 36 39 40 43 44 47 48 51 54 57 58 61 63 64 66 67 70 73 74 75 79 80 83 84 86 92 93 94 96 401 06 07 10 18 28 29

* ఈ గుర్తు రిజల్టు నెంబర్లు గల విద్యార్థులు సైనికశాస్త్రంలో ఉత్తీర్ణులు.

ఈ దిగువ నెంబర్లు గల విద్యార్థుల పరీక్షా ఫలితాల ప్రకటన నిలిపివేయడమైనది : 144 341 342 405.

మార్కులు కావలసినవారు ఇదివరికరు 2/- లుపంపిఉన్నట్లయితే వారికి 9 వ తేదీన మార్కులు పంపడమౌతుంది. మార్కులు కావలసిన మిగతావారు కూడా వంటనే రు 2/- లు రుసుముతో పాటు దరఖాస్తులు వెంటనే పంపుకోవాలని రిజిస్ట్రార్ ఇన్‌ఛార్జి శ్రీ వి. సింహాద్రిరావుగారు తెలుపుతున్నారు.

వేదాంత వర్ధనీ సంస్కృత విద్యాలయం

హైదరాబాదు, జూన్ 6: హిమాయత్ నగర్ లోని వేదాంతవర్ధనీ సంస్కృత మహావిద్యాలయం, యీ నెల 15 వ తేదీన బాలాజీ భవనంలో ప్రారంభమవుతుంది. విద్యార్థుల భోజన వసతికూడా, బాలాజీ భవనంలోనే ఏర్పాటుచేశారు.

ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి భోజన వసతి పదుపాయం ఉంటుంది. ఈ విద్యాలయమున చేరదలచు వారు జూన్ 20 లోపుగా దరఖాస్తులు పంపుకోవాలి. ఈ విద్యాలయంలో ఓరియంటల్ మెట్రిక్ కోర్సును గూడా ప్రారంభిస్తారు కనుక మెట్రిక్ కోర్సులో ఉత్తీర్ణులైన విద్యార్థులకు డి. పి. ఓ. ఎల్, బి. ఓ. ఎల్. పరీక్షలకు చదువుటకు, లేక బి ఎ. పరీక్షకు హాజరగుటకు అవకాశము ఉంటుంది. అని ప్రధానాచార్యులు కో. కం శిరిగోప రామానుజాచార్యులు తెలియజేస్తున్నారు.

పాయకారావుపేటలో గ్రంథాలయం

పాయకారావుపేట, జూన్ 6: ఇక్కడి జ్యోత్స్న గ్రంథాలయమునకు, యీనెల 8 వ తేదీ ఉదయం, సమాజసేవాసమితి కేంద్రం ఉద్యోగి శ్రీ జి. వీరబ్రహ్మాచారి ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవ సభకు, శ్రీ రాజాసాగి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

గ్రంథాలయ వ్యవస్థాపకసంఘ అధ్యక్షులు శ్రీఉట్ల శ్రీరామమూర్తి, గ్రంథాలయ స్థాపనకు జరిగిన కృషి వివరించారు. గ్రంథాలలో సంఘ సభ్యులు, పట్టుదలవదలక, గ్రంథాలయాన్ని బాగా అభివృద్ధిలోకి తేవలెనని, యీకృషిలో, పెద్దలందరూ పిన్నలకు తోడ్పడాలని, ప్రారంభోత్సవం చేస్తూ, శ్రీ వీరబ్రహ్మాచారి సలహా యిచ్చారు.

జాతీయ విస్తరణ ప్రణాళిక క్రింద, యీ గ్రంథాలయమునకు, తగు ధనసహాయం లభించేట్లు చూస్తానని ఆయన హామీ యిచ్చారు.

అధ్యక్షులు శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు రూ. 50 విరాళంగా యిచ్చారు.

శ్రీమతి అళ్ళి కిట్టాడమ్మ గ్రంథాలయానికి స్థలం వాగ్దానం చేశారు. శ్రీ ఉట్ల రామమూర్తి వందనాలతో సభ ముగిసింది.

ఆంధ్ర రైతుల ఉత్తరాదియాత్ర

అమృతసర్, జూన్ 6: ఉత్తర భారతదేశంలో పర్యటన చేస్తున్న 55 మంది ఆంధ్ర రైతులు నేడు ఇక్కడి బంగారు దేవాలయాన్ని, జలియన్ వాలాబాగ్‌ను సందర్శించారు. ఈ ప్రతినిధివర్గంలో కొంతమంది స్త్రీలు కూడా ఉన్నారు. వీరు కొన్ని ఖాదీయేతర కేంద్ర ప్రాంతాలను చూశారు. ఇప్పటికు వీరు చండిగర్, భిక్రా నంగల్ అనకట్టలను చూసివస్తూ ఇందరిలో వీరు పంజాబ్, కశ్మీర్, కొండ రాష్ట్రాలలో పర్యటించారు.

మూడవ తరగతి తపాలాశాఖ సిబ్బంది

కోర్కెలు ప్రకటిస్తూ పెర్కుచెట్ల సభలు

మచిలీపట్నం, జూన్ 6: తపాలా శాఖలో పనిచేస్తున్న మూడవ తరగతి సిబ్బంది తమ జీతాలు, రోజువారీలు, శాశ్వతులు, శాఖల ఎంపికలు జరిగాయి మొదలు కార్యవర్గాలు ఎన్నుకున్నారు సిబ్బంది తమ కోర్కెలతో పాటు ప్రజల పక్షం తమకు గల బాధ్యతలు కూడా గుర్తించాలని ప్రముఖులు ఉద్బోధించారు.

నూజివీడు

పౌరక శాఖ వారిరోస్తానం యాపెట్టి వ పురుషుందరంలో జరిగింది శ్రీ ఎ. జి. కె. శెర్మ అధ్యక్షతన హనుమాన్ శీనోపల్లి వెంకటప్పయ్య పంతులు పతాకం ఎగురవేశారు. వారు ప్రసంగిస్తూ అన్నిశాఖల సిబ్బందికి కోరికలంటూ ఉంటాయనీ, వాటికి ఒక పరిమితి ఉండాలనీ చెప్పారు. సమ్మెలు, అలజడులమూలంగా యిబ్బంది పడేది ముఖ్యంగా ప్రజలు గనుక వారికి పనివారలపట్ల సానుభూతి ఎంతమాత్రం కలుగదని హెచ్చరించారు. శాంతియుతమైన ఆందోళన ద్వారా కోర్కెలు సాధించాలన్నారు.

అన్యతీయులు మాట్లాడుతూ పనివారలు ప్రభుత్వ స్తోమతను గుర్తించాలని కొంత సహనం అవసరమనీ అన్నారు. శ్రీ కె. రామేశ్వరావు ప్రసంగిస్తూ బ్రాంచి పోస్టుమాస్టర్ జీతాలు పెంచాలనీ, ఇండ్లఅద్దె అలవెన్సు ఇవ్వాలనీ అన్నారు. శ్రీ కె. భోజరాజు వందన మర్పించారు.

శ్రీనివాసశేషుబృందం వినోద ప్రదర్శనలిచ్చారు.

నూతన కార్యవర్గ అధ్యక్షుడు కార్యదర్శులు గా శ్రీ పి. ఆర్. కె. శెర్మ, శ్రీ పి. యస్. మూర్తిలను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు-శ్రీ బి. పి. పతిరావు, శ్రీ వై. నాగేశ్వరరావు, జనాబ్ మహమ్మద్ మస్తాన్, కోశాధికారి: శ్రీ కె. యస్. పతిరావు. ఆడిటరు-శ్రీ కె. భోజరాజు, రాష్ట్ర శాఖ సభ్యుడు-శ్రీ కె. రామేశ్వరరావు,ప్రచారక కార్యదర్శి శ్రీయస్. వి. సుబ్బారావు, సభ్యుడు-శ్రీ ఎ. వెంకటేశ్వరరావు.

చిత్తూరు

శ్రీ సి. డి. నాయుడు అధ్యక్షతన స్థానికశాఖ ద్వితీయ వార్షిక సమావేశం జరిగింది. శ్రీ కె. రామాచారి ప్రారంభిస్తూ సిబ్బంది తమ బాధ్యతలు గుర్తించాలని కోరారు. శ్రీ పి. టి లక్ష్మి నారాయణ కార్మిక సంఘాల లక్ష్యం, పరిగా అర్థం చేసుకోవాలన్నారు. సిబ్బందికి సమస్యలు పోర్కొంటూ ప్రభుత్వం వాటిని తీర్చగలదని ఆశించారు. శ్రీ యస్. జగ్గారావు, శ్రీ కె. నరసింహాచారి మాట్లాడుతూ ద్వితీయ ప్రణాళికను జయప్రదం చేయడానికి పనివారల సహకారం వుండెగలదన్నారు. కార్మిక సంఘంలో ఐక్యత అవసరమని శ్రీ సి. డి. నాయుడు చెప్పారు. శ్రీ యం. వి. యం. రెడ్డి వందనమర్పించారు.

అదనపు పనివారలను నియమించాలని, చిత్తూరు, కడప, ప్రధాన కార్యాలయాలకు టైపు రైటరు, డూప్లికేటరు సరఫరా చేయాలనీ, విరామగృహాల, విశ్రాంతి కేంద్రాల నిర్మాణం త్వరలో పూర్తి చేయాలనీ, కోరుతూ తీర్మానాలు చేశారు.

నూతన కార్యవర్గము ఎన్నుకున్నారు

అధ్యక్షుడు-శ్రీ సి. డి. నాయుడు, ఉపాధ్యక్షులు-సి. భక్తవత్సలుడు, వి

నూతన మధ్య ప్రదేశ్ సమస్యలు

ముఖ్య మంత్రుల సమావేశం

బొంబాయి, జూన్ 6. నూతన మధ్య ప్రదేశ్ నిర్మాణంలో ఎదురయ్యే పలు విషయాలను పరిష్కరించడానికి మధ్య ప్రదేశ్, మధ్యభారత్, వింధ్యప్రదేశ్, భోపాల్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ నెలలో పార్టీ మారిలో సమావేశం కావలసిన తేలుస్తున్నది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రవిశంకర్ శుక్ల సమావేశపు తేదీని నిర్ణయిస్తారు. సమావేశంలో మహాకోశల, మధ్యభారత్, వింధ్యప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, పై రాష్ట్రాల రాష్ట్రాల పార్లమెంటు సభ్యులు కూడా పాల్గొంటారు.

ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు, ఉద్యోగస్థుల పంపిణీలనుగురించి ప్రధాన ముఖ్యంగా చర్చిస్తారు. ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు విషయంపై ఈ మధ్య జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో అంగీకారం కుదరలేదు. ఇందువల్ల తిరిగి ఈ విషయాన్ని పరిశీలిస్తారు. పరిపాలనతోపాటు ప్రజలకు కూడా సౌలభ్యంగా ఉండేటట్లు అభివృద్ధి కార్యాలు మొదలైన ముఖ్యమైన కార్యాలయాలు అన్నీ రాష్ట్ర రాజధానీనగరంలోనే ఉండాలని కొంతమంది అభిప్రాయపడ్డారు. కాని కార్యాలయాలను పొగ్యమైనంతవరకు వికేంద్రీకరణ చేయాలని మరికొంతమంది వ్యక్తంచేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రులు రేపటి సమావేశంలో ఒక నిర్ణయానికి వస్తారు.

ఉద్యోగాల పంపిణీ చాలా చిక్కుతో కూడిన విషయమనీ, దీనిని ప్రభుత్వ కార్యదర్శులు పరిశీలించాలనీ భావిస్తున్నారు. కాని, ఈ పంపిణీకి కొన్ని ప్రాతిపదిక సూత్రాలను ముఖ్యమంత్రులు నిర్ణయిస్తారు. ఈ సమస్యను పరిశీలించేందుకు ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించవచ్చు. ఈ క్రిందటి సంవత్సరం భోపాల్‌లో సమావేశమైన ఈ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు ఉద్యోగాల పంపిణీనుగురించి ఒక నివేదికను ముఖ్యమంత్రులకు సమర్పించారు.

ఈ పంపిణీలో జరిగే ఆలస్యంవల్ల ఈ రాష్ట్రాల లో ని ఉద్యోగస్థులు తమ ఉద్యోగాల భవిష్యత్తును గురించి ఆందోళన చెందుతున్నారని ఉన్నత ప్రభుత్వోద్యోగి ఒకరు తెలిపారు. ఇది ఎంత త్వరలో ముగిస్తే అంత మంచిదని ఆయన అన్నారు.

ఈలోగా, నూతన రాజధానీనగరం కాబోయే భోపాల్ లో పనులన్నీ అతి త్వరగా ముగుస్తున్నాయి. నూతన రాష్ట్రం అవతరించగానే అక్కడకు తరలివెళ్లవలసిన ఉద్యోగస్థులకు, మంత్రివర్గ సభ్యులకు వసతులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నగరంలో కొలవలసిన పన్నుల భారాలు అధికంగా ఉండకుండా కాకుండా, అభివృద్ధికితగిన అవకాశాలు కూడా ఉన్నాయని రాష్ట్రోద్యోగి ఒకరు అన్నారు.

ప్రధాన కార్యదర్శుల సమావేశం

మధ్యప్రదేశ్, మధ్యభారత్, వింధ్యప్రదేశ్, భోపాల్, రాజస్థాన్, అజ్మీర్, పంజాబ్, పెప్సు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు ఈ నెల 14 వ తేదీన ఢిల్లీలో సమావేశమై, రాష్ట్ర పునర్నిర్మాణంవల్ల ఉత్పన్నమయ్యే వివిధ విషయాలను చర్చిస్తారని తెలుస్తోంది. ఉద్యోగాల పంపిణీ, రాజధానులలో వసతులు మొదలైన విషయాలను వీరు పరిశీలిస్తారు.

ఆంధ్రరాష్ట్ర మునిసిపల్ కార్మికుల సంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 10 వ తేదీన, ఏలూరు పవరుపేటలో, శ్రీ కృష్ణా లంచ్‌హోం వేదికమీద జరుగుతుంది.

అమెరికా సాంకేతిక సంస్థ ద్వారా ఖర్గపూర్ ఇంజనీరింగ్ కేంద్రాభివృద్ధికోసం 145 వేల డాలర్లు పుచ్చుకొనడానికి భారత ప్రభుత్వం అంగీకరించడం ఒప్పందం చేసుకున్నది. దానిపైన ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. కె. సెహగల్, అమెరికా సాంకేతిక సహకార సంస్థ డైరెక్టరు శ్రీ స్టార్ట్ విల్లర్ సంతకాలు పెట్టారు.

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలు

అనధికార సమావేశంలో చర్చకు కార్యవర్గం కినుక?

హైదరాబాదు, జూన్ 4: అనధికారంగా కాంగ్రెసు వారిలో కొంతమందిని సమావేశపరిచి మంత్రి తిత్యాన్ని ప్రోత్సహించి, క్రమశిక్షణకు చెరుపు తెస్తున్న నేరానికి చర్య ఎందుకు తీసుకోరాదో సంజాయిషీ చెప్పమని శ్రీ కొత్తూరు సీతయ్య గుప్తకు ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి తాఖీదు జారీ చేసినట్టు తెలుస్తున్నది.

శ్రీ సీతయ్య గుప్త ఆహ్వానంపై కొంతమంది కాంగ్రెసు వారు గతవారం పిల్లాలాలో సమావేశమై సంస్థకు సంబంధించిన వ్యవహారాలను చర్చించారు. ప్రదేశ్ కాంగ్రెసు అనుసరిస్తున్న వైఖరివల్ల ఏర్పడుతున్న సమస్యల పరిశీలనకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారట. శ్రీయుతులు వల్లూరు బసవరాజు, కొండాలక్ష్మణ్, ఎన్. ఆర్. శంకర్‌శేఠ్, టి హయగ్రీవాచారి, భంగారు చంద్రమౌళీశ్వరరావు, పాగా పుల్లారెడ్డి, పి. వి. రాజేశ్వరరావు మొదలైనవారు సమావేశంలో పాల్గొన్నారు. ఆహ్వానం అందనందున మొదటిరోజు సమావేశంలో కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ ఎమ్. ఎస్. రాజలింగం పాల్గొనలేదు.

ఆహ్వానాలు పంపించడంలో జరిగిన అవకతవకలను శ్రీయుతులు హయగ్రీవాచారి, పుల్లారెడ్డిగారలు నిశితంగా విమర్శించారు.

సంస్థను పటిష్టంచేయటానికిబదులుగా ప్రస్తుత ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గానికి బదులు అన్నివర్గాలకు అభిమానపాత్రమైన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం అవసరమని కాంగ్రెసు అధ్యక్షులవారికి విన్నవించాలని శ్రీ వల్లూరి బసవరాజు సమావేశంలో మాట్లాడారట.

ఈ సూచనపై చాలా వాదోపవాదాలు జరిగినవట.

ప్రస్తుతం జరుగుతున్న అవకతవకలను సరిచేయ్యాలంటే దేశాభిమానం కల కాంగ్రెసు కార్యకర్తలు పదవులను ఆశించకుండా సేవచెయ్యాలనే కర్తవ్యమని శ్రీ రాజలింగం విజ్ఞప్తి చేశారు.

ఇంకా ఇట్లా అన్నారట: "అధికారములో ఉంటూ స్వీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్న వారి చర్యలను అరికట్టడానికి వారివలెనే మనమూ వ్యవహరించడం పద్ధతి కాకపోగా, న్యాయవిరుద్ధమైన చర్యలను ఎప్పటికప్పుడు ప్రజలదృష్టికి తీసుకురావడం అవసరం. కాంగ్రెస్ క్రమంలో పదవులను కోల్పోవలసివచ్చినా భయపడరాదు. ఈ విధంగా కృతనిశ్చయులం కానంతవరకూ ప్రజాస్వామిక వ్యతిరేక శక్తులనుంచి కాంగ్రెసుసంస్థను సమృద్ధిరించలేము."

"చీలికలవ్యథతో వ్యవహరిస్తున్నందున ప్రజాహిత సంస్థలు దెబ్బతింటున్నవి. ఈ పరిస్థితిని పరిహరించడానికి కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం సాగిస్తే కాంగ్రెసు ప్రజలకు పన్నిహితం కాగలదు" నిర్ణయాలేమీ జరగకుండానే సమావేశం ముగిసింది.

ద్వితీయ చిత్రకళా ప్రదర్శనం

విశాఖపట్నం, జూన్ 4: గుంటూరులో జులై 14 నుంచి 22 వరకు జరిగే ద్వితీయ ఆంధ్ర చిత్రకళా ప్రదర్శన వివరాలను చిత్రకళా పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. కృష్ణమూర్తి యిలా తెలియజేస్తున్నారు.

"ఉత్తమ చిత్రానికి గవర్నరు శ్రీ త్రివేది బహుమతి రు. 200, ఉత్తమ శిల్పానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు బహుమతి రు. 100, ఉత్తమ ప్రకృతి చిత్రానికి మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నారు బహుమతి లభిస్తాయి.

16 ఏండ్ల లోపు బాలబాలికలు పంపేచిత్రాల్లో ఉత్తమ చిత్రానికి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ బహుమతి రు. 100, యివిగాక యింకా ఉత్తమ తైలవర్ణ చిత్రానికి ఉత్తమ చిత్రాలు రంగిన చిత్రకళాశాలకు ప్రత్యేక బహుమతులు వుంటాయి."

"చిత్రకారుల సమావేశం జరుగుతుంది. చిత్రకారులు, శిల్పులు, ప్రతినిధి రుసుం ఒకరూపాయి పంపితే భోజన సదుపాయాలు కలిగిస్తాం. ప్రముఖుల వ్యాసాలతో, చిత్రాలతో ఒక సంచిక వెలువడుతుంది. ప్రదర్శన సంబంధ వివరాలకై, కార్యదర్శి చిత్రకళా పరిషత్, గుంటూరుకు వ్రాయండి."

పెదకళ్లేపల్లిలో ప్రాచ్యవిద్యాలయం

కర్నూలు, జూన్ 7: పెదకళ్లేపల్లిలో (కృష్ణాజిల్లా) ఒక ప్రాచ్య విద్యా పాఠశాలను త్వరలో స్థాపిస్తారు.

పాఠశాలను నెలకొల్పేందుకు శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ ప్రభుత్వాన్ని అనుమతి కోరారు. ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి పత్రికా విలేకరులతో మాటలాడుతూ ప్రభుత్వం అనుమతిస్తుందని చెప్పారు. స్వ. వి.

ఆంధ్ర విశ్వవిద్యాలయ చట్టసవరణ

కర్నూలు, జూన్ 7: ఆంధ్ర విశ్వవిద్యాలయ చట్టాన్ని సవరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సూచనలు చేసింది. వీటివల్ల సెనెట్, సిండికేట్, అకడమిక్ కౌన్సిళ్ల నియామకంలో మార్పు వస్తుంది. సిండికేటు సభ్యులు అకడమిక్ కౌన్సిల్ సభ్యులుగాకూడా వ్యవహరిస్తారు. వీరికి కాక మరికొందరు ఉద్యోగులుకూడా ఇటువంటి సభ్యత్వాలను పొందగలుగుతారు.

రాజమండ్రి విశిష్టాద్వైత ప్రచార సంఘం

రాజమండ్రి, జూన్ 8: మానవుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయడమే వివిధ మతాల కర్తవ్యమని ఒకరికొకరు దూషించడం పనికిరాదనీ ఈ నెల మొదటి తేదీన విశిష్టాద్వైత కార్యాలయంలో శ్రీధరరాశి సుందరమ్మ భట్టర్ అయ్యవార్లంగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ స్థానిక పరిపాలనాశాఖ మంత్రి డాక్టరు ఎ. వి. నాగేశ్వరరావు అన్నారు.

విశిష్టాద్వైత ప్రచారసంఘం యాజమాన్యాన వేదాంతి సభలకు కిందటి నెల 22 వ తేదీన దేవాదాయ ధర్మాదాయాల శాఖ మంత్రి శ్రీ కట్టూరి చంద్రమౌళి ప్రారంభోత్సవం చేశారు.

పలువురు పండితులు సభలలో పాల్గొన్నారు. ఈ నెల మొదటి తేదీ సభలో శ్రీ కో. కం. రం గ్యాలు ప్రసంగించారు. సంఘ కార్యదర్శి డాక్టరు సి కృష్ణమాచార్యులు వందన సమర్పణ చేశారు. సభకు లేక్చరు శ్రీ శ్రీనివాసాచారి అధ్యక్షతన 2 వ తేదీ విద్వద్గోష్ఠి జరిగింది. ఈ నెల 4 వ తేదీ 21 వ తేదీ వరకు ఈ సంఘం యాజమాన్యాన 21 వ తేదీ వరకూ గీతా ప్రచారం కార్యక్రమం జరుగుతున్నది.

మొదటి తేదీ సభలో సామాజిక పరిపాలనాశాఖమంత్రికి విశిష్టాద్వైత ప్రచార సంఘం తరఫున సన్మానపత్రం సమర్పించారు.

ద్వారపూడి పంచాయతీకి మహిళా ఎన్నిక

ద్వారపూడి, జూన్ 4: తూర్పు గోదావరిజిల్లా ద్వారపూడి గ్రామ పంచాయతీకి మహిళా సభ్యురాలుగా పేదనూరి మరియమ్మ ఎన్నికైనారు. అధ్యక్షురాలిని ఎన్నిక ఈ నెల 11 వ తేదీ జరుగుతుంది.

ముద్దనపేధం అమలు

ఫిర్కా సంఘాలు ఏర్పరచాలని సూచన

పలాస, జూన్ 1: శ్రీకాకుళం జిల్లా ముద్దనపేధ ప్రచారక సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ దువ్వి. రామునాయుడు అధ్యక్షతన గత నెల 30 వ తేదీన జరిగింది.

10 వేల జనాభాకు ఒకరుగానుండా, 15 వేల జనాభాకు మించకుండా ఫిర్కా ప్రాంతాన్ని ముద్దనపేధ ఫిర్కాగా పరిగణించాలని, ప్రతి వేయిమందికి ఒక సభ్యుని చొప్పున ప్రచారక సంఘం ఏర్పరచాలనీ, ప్రచారకుడ్యోగికి నెల 1 కి రు 100 గౌరవ వేతనం యివ్వాలనీ కోరుతూ తీర్మానించారు. తాలూకా ముద్దనపేధ ప్రచార సంఘంలో ఫిర్కాకొకరు చొప్పున సభ్యునిగా తీసుకోవాలని, తాలూకా ముద్దనపేధ ప్రచారోద్యోగికి నెల 1 కి రు 200 వేతనం మంజూరు చేయాలని సూచించారు. ఫిర్కా అధికారుల కార్యకలాపాలను ఆఖరుమాయిషీ చేయటానికి తాలూకా అధికారులకు అధికారం వుండాలని అభ్యర్థించారు. జిల్లా సంఘంలో శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు తాలూకా సంఘాలనుండి యిద్దరేసి సభ్యులు వుండాలని సూచించారు. ప్రతి నెల 24 వ తేదీని ముద్దనపేధ దినంగా ప్రకటించాలని కోరారు. ప్రచారశాఖ సిబ్బంది, అధికారులు, సాంఘిక సంక్షేమశాఖ అధ్యక్షుల పని చేయాలని కోరారు. పశుగ్రాసం పేరిట దిగుమతిఅయ్యే "యిప్పపువ్వు"పై ప్రభుత్వం అదుపు వుంచాలని సూచించారు. లేకపోతే దీనివలన సారాతయారీ ఎక్కువ కాగలదని హెచ్చరించారు. ఫిర్కా సంఘాల ఏర్పాటుకు కొందరికి అధికారమిస్తూ తీర్మానించారు. టేగమ్ సాగరా భానమ్ గారిని జిల్లాసంఘ కార్యవర్గసభ్యురాలుగా చేర్చుకున్నారు.

హిందీ బోధన ప్రభుత్వాలోచన

కర్నూలు, జూన్ 7: ఏతరగతిమంచి హిందీని ప్రారంభించాలి, ఎన్నేళ్ల వరకు బోధించాలి అన్న విషయమై ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఒకటవ ఫారంలో ప్రసుతం వారానికి రెండు పీరియడ్లు మాత్రమే కేటాయించి వున్నారు.

మూడవఫారం నుంచి హిందీని ప్రారంభించాలని, వారానికి 4 పీరియడ్లు ప్రత్యేకించాలని హిందీ ప్రచార సభ సూచించినట్లు ముఖ్యమంత్రి నేడు తెలిపారు.

నిలిపిఉంచిన ఇంటర్ ఫలితాలు

తిరుపతి, జూన్ 6: ఇంటర్ ఫలితాలు ప్రకటించి 15 రోజులు కావస్తున్నా, నిలిపివుంచిన 15 మంది విద్యార్థుల ఫలితాలు ఇంకా ప్రకటించనేలేదు. అధ్యాపకులకు విడిగా నూతనపరీక్షలు. కళాశాలల్లో చేరడానికి వ్యవధి చాలా స్వల్పమే అయినందున ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులు త్వరలో ప్రకటించగలరని విద్యార్థుల ఆశిస్తున్నారు.

సాలూరులో పోటీ లేకుండా 7 గురి ఎన్నిక

సాలూరు, జూన్ 5: స్థానిక పురపాలకసంఘ ఎన్నికలలో ఏడు గురు సభ్యులు పోటీ లేకుండా ఎన్నికయ్యారు. వీరిలో ఇద్దరు స్త్రీలు. వీరు: శ్రీ జలుమూరు ఉమామహేశ్వర సింగరాజు, శ్రీ మాదిటి రామాశీరావు, శ్రీమతి పట్టా సుందరమ్మ, శ్రీమతి పసుపులేటి మేరమ్మ, శ్రీ కోటిరెడ్డి సన్యాసినాయుడు, శ్రీ గొర్లె పరదేశినాయుడు, శ్రీ గొర్లె అప్పలస్వామి.

మొత్తం అభ్యర్థి పత్రాలసంఖ్య 60. పరిశీలన అనంతరం ఒకదాన్ని త్రోసివేశారు. మిగిలినవారిలో 28 గురు ఉపసంహరించుకున్నారు.

పట్టణంలో ఉన్న 16 వార్డులకి ఐదింటిలో పోటీ జరగలేదు. మిగతా పదకొండులో 29 మంది పోటీ చేస్తున్నారు.

నాల్గవ తరగతి తపాలా సిబ్బంది

తెనాలి సభ విజ్ఞప్తి

తెనాలి, జూన్ 6: నాల్గవతరగతి తపాలాసిబ్బంది మున్సిఫ్ శ్రీ టి. ఆదిశేషయ్య అధ్యక్షతన సమావేశమయ్యారు.

యినుపగ్రాంరుస్తులు, కొడుగులు, ప్రధాన కార్యాలయంలో రెండవ బల్వాడాకు నలుగురిని అదనంగా నియమించాలనీ కోరుతూ తీర్మానించారు. వార్తాహరులకు సెక్షన్లు మంజూరు చేయాలని కోరారు. మారిన కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నారు.

అధ్యక్షులు-శ్రీ బోడిపాటి సుబ్బారావు, ఉపాధ్యక్షులు - శ్రీ టి. ఆదిశేషయ్య శ్రీ జి. వి. సుబ్బాయి యాదు, కార్యదర్శి శ్రీ ఎ. చక్రధర్, సహాయ కార్యదర్శి-శ్రీ మాధవరావు, కోశాధికారి-శ్రీ ఆర్. వెంకయ్య, సహాయ కోశాధికారి-శ్రీ యస్. నాగభూషణం, ప్రచారక కార్యదర్శి-శ్రీ వెంకటేశ్వర్లు, సభ్యులు-డి. వెంకయ్య, సయ్యద్ అబ్బాస్, చల్లా వెంకటేశ్వర్లు, చల్లా సాంబశివరావు, జి. కోటీశ్వరరావు, క. బ్రహ్మారావు గారలు.

ఏలూరులో అగ్నిప్రమాదం

బెస్తపేటలో 50 కుటుంబాలకు నిరాశ్రయం

ఏలూరు, జూన్ 6: నిన్న మధ్యాహ్నం గిజబల్లివారి కోటేటి భవిమీపంలోని బెస్తపేటలో 19 యిండ్లు తగులబడి పోయినవి. సుమారు 50 కుటుంబాలకు చెందిన 250 మంది నిరాశ్రయులైనారు. ఈ ప్రమాదంవల్ల నష్టపడినవారికి పట్టణకాంగ్రెసు ప్రముఖులు శ్రీ శీర్ల బ్రహ్మయ్య, వీరమాచనేని వెంకట నారాయణ, మూలే వెంకట నారాయణ, పామర్తుల వెంకటేశ్వరరావు, ఎం. హెచ్. జయా, నరహరిశెట్టి సూర్యనారాయణ, పేటూరి కాళిదాసు, మొదలైనవారు సహాయం చేశారు. శ్రీ జయకాళికా బియ్యంమిల్లువారు బాధితులకు గతరాత్రి ఈ మధ్యాహ్నం భోజనపు ఏర్పాటుచేశారు.

కొవ్వూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి

కొవ్వూరు, జూన్ 6: రైల్వేస్టేషన్ అభివృద్ధి చేయాలనీ, ఓవర్ బ్రిడ్జి నిర్మించాలనీ, మంచినీటి కుళాయిలు ఏర్పరచాలనీ కోరుతూ నేడు జెనిందర్ ఆర్ట్స్ క్లబ్ కార్యవర్గం తీర్మానించింది. శ్రీ ముక్కు వెంకటరమణ అధ్యక్షత వహించారు.

బాలభిక్షులు, పోలీసు సిబ్బంది, ఆరోగ్య, వైద్య, విద్యుచ్ఛక్తి శాఖలు పుష్కరాలలో చేసిన సేవను ప్రశంసించారు. ఇళ్ళకుకూడా విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలనీ, పాతిన స్తంభాలు సిమెంటు స్తంభాలుగా మార్చాలనీ నిడదవోలు నుంచి గోదావరి వంతెన వరకు విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలనీ అభ్యర్థించారు.

సుమారు 2½ లక్షల మంది గోష్పదీ క్షేత్రంలో స్నానంచేశారు.

అరవై లు పొడవు రోడ్డు నిర్మాణం

కర్రపాలెం, జూన్ 4: కొండిబోట్లపాలెం గ్రామంలో గత నెలలో శ్రమదానోద్యమానికి ప్రజలు ఉత్సాహంగా సహకరించి నందిరాజు తోటకు అరమైలు దూరం రోడ్డును నిర్మించారు. జాతీయ వికాస విస్తరణ బ్లాక్ యీ ఉద్యమం ప్రారంభించారు.

భారతి

జూన్ నెల సంచిక

ప్రత్యేకాకర్షణలు

కవితలు:

నేను —శ్రీ గొట్టిముక్కల కృష్ణమూర్తి
శ్వేతాహల్య —శ్రీ శిష్టా సత్యనారాయణరాజశేఖరం

కథలు:

నేను, మాజాగతి : శ్రీ వేదుల లక్ష్మణమూర్తి
కుంపటిలోకుసుమం : శ్రీ మధురాంతకం రాజారాం

నాటిక:

వీలునామా —శ్రీ నాగభూషణ్

వ్యాసములు:

త్రిలోచన పల్లవుడు : శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ
ఏకవీర (విమర్శ) —శ్రీమతి పి. శ్రీదేవి
సాహిత్యవాహిని—శ్రీ పడ్డర్శనం సోమసుందరశర్మ
సోషల్ కాంట్రాక్టు సిద్ధాంతము —శ్రీ చిత్తజల్లు వరహాలరావు

పరిచయం: (బాలగంగాధరతిలక్) —శ్యామ కృష్ణ

ఇంకా విమర్శలు, వ్యాఖ్యలు, చిత్రములు అనేకం.

వెల రు. 1-0-0

మానేజర్, భారతి, 7 తంబుచెట్టివీధి, మద్రాసు-1.

జై సబ్బును దాని మోహపు సువాసనకు మీరు యిష్టపడతారు

పెర్ఫెక్టవే మృదుత్వానికి, ఆనందము నిచ్చు సువాసనకు తాతావారి జై సబ్బును వాడండి. ఈ సబ్బుయొక్క సమృద్ధమైన కుంకుమరసే మరుగు దానిని వరవళ్ళు ధరలో దొరకే ఒక రత్నా అయిన సబ్బుగా చేస్తున్నది. దానిని వాడి ఆనందించండి.

TATA PRODUCT

జై టాయిలెట్ సబ్బు



తాతా తయారు

భారతదేశపు పెట్టుబడితో, భారత నిర్వహణ క్రింద, భారతదేశములో తయారవుతున్నది.

తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

ఇప్పుడు ఇ... కోలభ్యమౌతున్నది

పామాలీవ్ టాల్కమ్ డీలక్స్

మీరు ఎదురుచూస్తున్న టాల్కం పౌడర్! మేలైన టాల్క్‌లోని అన్ని గుణాలతో కొత్త పరిమళం. ఉత్తమమైన 17 సెంట్స్ నుంచి నైపుణ్యంతో తయారు చేయబడినందున పామాలీవ్ టాల్కం డీలక్స్ నిరజమ్మో సువాసన మిమ్ము ఆనందపరుస్తుంది ... గంటల తరబడి చల్లగా, హాయిగా వుంటుంది!



పామాలీవ్ టాల్కమ్ డీలక్స్

వాల్తేరులో మే 27 నుంచి 29 వరకు జరిగిన ఫలప్రదర్శనలో, మేలిరకం ఫలాలను ప్రదర్శించగలిగినవారికి మంత్రి శ్రీ పిలులరెడ్డి పతకాలు బహూకరించారు.

'అనాసిన్'

నాలుగు మందులను కలిగియున్నది.

'అనాసిన్' నాలుగు మందులయొక్క వైజ్ఞానిక మిశ్రమము ఖచ్చితంగా ముఖ్య స్థానములందు తీవ్రమైన మిశ్రమచర్యను జరిపి, నొప్పి, తలనొప్పి, జలుబులు, జ్వరం, పన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రవిముక్తిని కలిగించును

1. క్వినైన్ లవిక శక్తి నిచ్చు మరియు జ్వరనివారణ మొనర్చు గుణాలకు ప్రఖ్యాతి గాంచినది, జ్వరాన్ని తగ్గించడంలో మిక్కిలి శక్తిగలది
2. కఫీన్: బలహీనానికి మరియు చిక్కిపోయినందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.
3. ఏనాసిటిన్: తీవ్రమైన బాధా నివారణి జ్వర నివారణియని ఖ్యాతిచెందినది
4. ఆస్పిరిన్ సాలిసిలిక్ ఆసిడ్: తలనొప్పి మరియు అలాటి బాధలను పోనొట్టుటకు మిగుల ఉపయుక్తమైనది.

ఈ నాలుగు మందులు సరిగ్గా వైద్యునియొక్క ఔషధయోగము వలె పనిచేయును 'అనాసిన్' గుండెకు హాని కలిగించదు, లేక కడుపును అవకతవక చేయదు. నొప్పి, తలనొప్పి జలుబులు, పన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రంగా మరఱితమైన మరియు రూఢియైన విముక్తికొరకు ఎల్లప్పుడూ 'అనాసిన్'నే వాడండి.

WILL NOT UPSET THE STOMACH — DOES NOT HARM THE HEART

ANACIN — TRADE MARK REGISTERED — TABLETS

FOR HEADACHE, COLDS, FEVER, TOOTHACHE & MUSCULAR PAIN

EACH CONTAINING QUININE SULPHATE ½ gr. ACETYL-SALICYLIC ACID 3 gr. PHENACETIN 3 gr. CAFFEINE ½ gr.

CONTENTS 24 TABLETS

DOSAGE 2 TABLETS WITH WATER—REPEAT ONE TABLET IN THREE HOURS IF NEEDED.

Made in India by GEOFFREY MANNERS & COMPANY PRIVATE LIMITED MAGNET HOUSE, DOUGLAS ROAD, BOMBAY

Licensed Proprietors WHITEHALL PHARMACAL COMPANY, NEW YORK

ANNAS 2 INDIA

లక్షలాది మందికి బాధావిముక్తిని కలిగించును.

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ వైశాఖ బ॥ చతుర్దశి
1956 - సం॥ జూన్ 8 శుక్రవారం
ము॥ చతుర్దశి 6-11 అహ॥ రా 2-59 తో హి॥ రా 24-37 వర్జ్యం 17-24 ల 18-51 కు.
జ్యేష్ఠ మాస శుభ
ము॥ ప్రథమ జూన్ 9 శనివారం
శు॥ ప్రథమ 23-33 మృగ 22-1 వర్జ్యం 5-37 ల 7-8 కు దుర్యం రా 5-29 ల.

ఆంధ్రపత్రిక

ఒక రోజుని మొనరించిన
కరవర మప్రియము తన మనంబున కగు దా
మొదులకు నవి సేయుటకి
నరాయణము వరమదర్మవచనుంకిల్బన్
ప్రహారరము

శ్రీ దుర్ముఖి సం॥ వైశాఖ బ॥ చతుర్దశి
శుక్రవారం

సింగపూర్ సమస్య

"స్వతంత్ర దేశాల సంరక్షణ పేరిట బ్రిటిష్ ప్రభుత్వం సింగపూర్‌ను అస్వతంత్ర దేశంగా వుంచడానికినిర్ణయించుకున్నది." సింగపూరు ప్రధానమంత్రి శ్రీ డేవిడ్ మార్షల్ బ్రిటిష్ ప్రభుత్వంపై చేసిన ఈ అభియోగం నిష్ప్రయోజకమైనది కాదు. సైప్రస్, ఏడెన్, సింగపూర్ లనుంచి బ్రిటన్ వైదొలగరాదని బ్రిటిష్ పత్రికలు గతవారం చేసిన హెచ్చరికలు శ్రీ మార్షల్ ఆరోపణలు సహేతుకమైన వేనని ఋజువు చేస్తున్నవి. పోయిన స్థావరాలు పోగా మిగిలి వున్న కొద్ది స్థావరాలనైనా నిలుపుకోవాలని మాంచెస్టర్ గార్డియన్ లాంటి పత్రికలు కూడా బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం చూస్తే "సింగపూర్ స్వాతంత్ర్య సంప్రతింపులు" విఫలం కావడానికి శ్రీ మార్షల్ ప్రభృతుల వైఖరిగాక బ్రిటిష్ పారిశ్రామికుల, పెట్టుబడిదారుల స్వార్థమే కారణమని విదితమౌతున్నది.

బ్రిటన్, ఆర్థిక, పారిశ్రామిక వ్యవస్థ మనుగడ చాలావరకు సింగపూర్, మలయాలలో లభించే ముడిపదార్థాలపైఆధారపడి వుంది. బ్రిటన్ ఎగుమతి, దిగుమతి వ్యాపారంకూడా చాలావరకు ప్రాచ్యదేశాలతోనే సాగుతూవుంది. బ్రిటిష్ పరిశ్రమలకు అవసరమైన ముడిపదార్థాలను అందజేసే సింగపూర్, మలయాలను గాని, వాణిజ్యమార్గాల రక్షణకు అవసరమైన సైప్రస్ ఏడెన్‌లనుగాని బ్రిటన్ బిచ్చికంగా వదులుకోవడం సంభవించదు.

బర్మా, సింహళ, భారత దేశాలవిషయంలో అనుసరించినవిధానాన్ని సింగపూర్ విషయంలో అనుసరించకపోవడానికి కారణమేమని శ్రీ డేవిడ్ మార్షల్ బ్రిటన్‌ను ప్రశ్నిస్తున్నారు. ఈ మూడు దేశాల నుంచీ వైదొలగి, సూయజ్ కాల్వ, సుడాన్‌ల విషయంలో ఈ జిప్టుతో సమాధానపడి, సైప్రస్, సింగపూర్ ప్రజల స్వయంనిర్ణయాధికారమును బ్రిటన్ గుర్తింపకపోవడం విపరీతంగానే కన్పిస్తున్నది. క్రిందటి పదిసంవత్సరాల్లోగూ ప్రపంచ పరిస్థితులు వాటికి అనుగుణంగా పశ్చిమరాజ్యాల విధానాలు ఎన్నో మార్పులకు లోనవుతున్నవి. 1946 వ సంవత్సరంలో భారత దేశ పరిస్థితులను గురించి బ్రిటిష్ ప్రతినిధులు వెల్లడించిన అభిప్రాయాలను జ్ఞప్తికి చేసుకుంటే సింగపూరు ప్రధానమంత్రి బ్రిటిష్ ప్రభుత్వ విధానం అంతర్యాన్ని సులభంగా గ్రహించగలరు. ప్రస్తుతంలో బ్రిటిష్ ప్రభుత్వవిధానం మరో ప్రపంచ సంగ్రామం ఎప్పుడైనా ప్రారంభం కావచ్చునన్న 'విశ్వాసం'తో నిర్ణయమౌతూ వున్నది. శత్రు స్థావరాలపై తుణంలో అణు అస్త్రాలను ప్రయోగించడానికి ఉపయోగపడే స్థావరాలనుంచి బ్రిటన్ వైదొలగదు. ఈ విషయాన్ని బ్రిటిష్ పత్రికలు స్పష్టం చేసినవి. "కొరియాలో కమ్యూనిస్టులు సైనిక చర్యలు ప్రారంభించగానే పశ్చిమరాజ్య సమితి దక్షిణ కొరియా సంరక్షణకు సేనలను పంప కల్గింది" అంటే, కొరియాకు 200 మైళ్ల దూరంలో జపాన్‌లో అమెరికా సైనిక స్థావరాలున్నవిగనుకనే అని బ్రిటిష్ పత్రికలు ఇస్తాదు వ్యాఖ్యానించడంవల్ల సింగపూరు సమస్య శాంతియుతంగా పరిష్కారం అయ్యే అవకాశం లేదని స్పష్టమైంది. సైప్రస్, ఏడెన్, సింగపూర్ త్రికోణమేలో మొదలైన స్థావరాలను బ్రిటన్ నడుపుకోదు.

ఈ సందర్భంలో బ్రిటిష్ ప్రభుత్వం, పత్రికలు కూడా ఒక ముఖ్య విషయాన్ని విస్మరించినవి. సైప్రస్, ఏడెన్, సింగపూర్ లను బ్రిటిష్ అధికారంలో వుంచుకున్నా, అక్కడ ప్రజల సహకారం లేనంతకాలం స్థావరాలు నిష్ప్రయోజనమే. క్రిందటి యుద్ధమే ఈ విషయాన్ని నిరూపించినది. యుద్ధప్రమాదం ఏర్పడినప్పుడు సింగపూర్ బ్రిటిష్ సేనలకు, నౌకలకు, విమానాలకు స్థావరంగా వుండాలంటే, ప్రత్యేక ఒడంబడికల ద్వారా బ్రిటిష్ ప్రభుత్వం ఆలక్ష్యాన్ని సాధించుకోవచ్చును. సింగపూర్ ప్రజల సహృద్భావాన్ని కోల్పోయిన తరువాత బ్రిటన్ సైనిక స్థావరాలనుంచి పొందగల ప్రయోజనం శూన్యం. బ్రిటిష్ ప్రభుత్వం ఇప్పటికైనా శ్రీ మార్షల్ హెచ్చరికను గమనించి న్యాయమైన వారి ప్రతిపాదనలను అంగీకరించడం శ్రేయస్కరం.

రాజ్యసభకు ఆంధ్ర ఎన్నిక

చెల్లదని శ్రీ శంకరరెడ్డి దరఖాస్తు

కర్నూలు, జూన్ 6: క్రితం మార్చి నెలలో, ఆంధ్ర శాసనసభ నియోజక వర్గంనుంచి, రాజ్యసభకు ఎన్నికైన, నలుగురు అభ్యర్థుల ఎన్నిక చెల్లనేరదని సవాలుచేస్తూ, శ్రీ యస్. శంకరరెడ్డి, ఎన్నికల ప్రధానోద్యోగి (రిట్రీ) వద్ద తుంలో దరఖాస్తు దాఖలుచేశారు.

ఎన్నికైన అభ్యర్థులలో, ఒకరైన శ్రీమతి యశోదారెడ్డికి తగినంత వయస్సు లేనందున, మొత్తం నలుగురి ఎన్నిక చెల్లనిదేనని శ్రీ శంకరరెడ్డి వాదం.

శ్రీ శంకరరెడ్డి పోటీలిగుపారీ అభ్యర్థిగా రాజ్యసభ ఎన్నికలలో పోటీచేసి ఓడిపోయారు.

4 గురు కాంగ్రెసు, ఒక పోటీలిస్టు, ఒక స్వతంత్ర, మొత్తం ఆరుగురు పోటీ చేశారు. కాంగ్రెసు అభ్యర్థులు నలుగురు గెలుపొందారు. అవలు నలుగు శ్రీమతి యశోదారెడ్డి, శ్రీయుతులు ఏం విరమణ, ఎ. జలరామరెడ్డి, వి. సి. కేశవరావు.

పాటియాలా గృహచిత్రం

పాటియాలా, జూన్ 7: పెప్సూ రాజప్రముఖ్ (పాటియాలా మహారాజా) ఆత్మబంధువు లందరూ తమకు మహారాజా అవ్యాయం చేస్తున్నారని, వల్లజెండాలతో, కొగడాలతో విన్న పాయంత్రం ఊరేగారు. ఊరేగింపులో ఆయనసతి పోదరులు, సతి చెల్లెళ్ళు, మరి 10 మంది అత్తలు ఉన్నారు.

జూన్ 2 వ తేదిన, మహారాజా, ఇంట్లోనుంచి పల్లకీలోనేడాడు. అమాంతం ఇల్లు (లల్‌బాగ్ భవనం) ఖాళీ చేయమడం, అక్రమమని వీరివాదం. పీటు ఊరేగింపు తిరిగి ఒక బహిరంగ సభ జరిపి ఉపన్యాసాలిచ్చారు. అకాలీలు, కాంగ్రెసు ప్రజా సోషలిస్టులు వీరి ప్రసంగాలకు మద్దతుగా కూట్లాడారు.

ఆంధ్రులకు చివరి అవకాశం

బళ్లారి ఉప ఎన్నిక: శ్రీ పున్నయ్యశాస్త్రి విజ్ఞప్తి

శ్రీకాకుళం, జూన్ 6: బళ్లారి ఉప ఎన్నిక ఫలితమే బళ్లారి ఆంధ్రులదని ధృవపరచగలదనీ, దీనితో కన్నడులతో మన వివాదం పరిష్కారం కాగలదనీ, శ్రీ జ.వి. పున్నయ్యశాస్త్రి ప్రకటిస్తున్నారు. అందులో యింకా యిలా పేర్కొన్నారు.

బళ్లారి ఆంధ్రులో చేర్పబడుతదా? మైసూరులో నే వుండెడమా? అనే సమస్యా పరిష్కారమార్గాలపై శ్రీ ముండూరి గంగప్పగౌరవరి మైసూరు శాసనసభా సభ్యత్వానికి రాజీనామా యివ్వడం, ఆ సమస్యపైనే తాను తిరిగి ఎన్నికపై నిలబడం చాలా సముచితంగా మారుతుందని నా నమ్మకం. అదీకాక ప్రజాస్వామిక సిద్ధాంతం ప్రకారం వివాద పరిష్కారానికి యింతకంటే వేరే మార్గం లేదు.

బళ్ళారి ప్రాంతాన్ని కన్నడరాష్ట్రంలో చేర్చడాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తు బళ్ళారి ఆంధ్రులకు యిది పరీక్షా సమయం. ఈ రోజున్ని కష్టతరం వల్ల ఆంధ్రులు తమకు యిదివరలో సంభవించిన, అన్యాయాన్ని పరిష్కరించగలరు.

"ఈ సందర్భములో ఆంధ్రవాయకుడు, ఆంధ్రప్రభుత్వ ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చేసిన ప్రకటన ఆంధ్రుల గురుతర బాధ్యతను గుర్తుకు తెస్తున్నది. బళ్ళారి సమస్యా పరిష్కారానికి యింతకన్న సముచితమైన మార్గం మేలేదు."

"మైసూరు మంత్రులకు యీ ఎన్నికలో ప్రచారం చేసుకునే అవకాశం ఆంధ్రమంత్రులకు లేదన్నారు శ్రీ సంజీవరెడ్డి. ఆంధ్రమంత్రులు ఆ హామీలాలు పర్యటించడానికి వీలులేకపోయినా, శ్రీ సంజీవరెడ్డివంటి ప్రముఖనాయకులు వ్యక్తిగతంగా బళ్ళారిని యోజకవర్గంలో ప్రవేశించి అక్కడి సోదరాంధ్రులను ఉత్సాహపరచడానికి యోట్టి అభ్యంతరం వుండబోదు. బళ్ళారి ప్రాంతంలో పర్యటిస్తే యీ నియోజకవర్గం పూర్తి స్వరూపం స్పష్టమౌతుంది. అక్కడి ప్రజాభిప్రాయం, నిజ పరిస్థితులు గ్రహించే, న్యాయం మా వైపు వాంఛా బళ్ళారిని ఆంధ్రలోనే వుంచాలని సిఫారసు చేయడం జరిగింది.

ఆంధ్ర రాష్ట్రావతరణ నాటికి, బళ్ళారిని ఆంధ్రలో చేర్చివుంటే, రాజధాని నిర్ణయం వల్ల యేర్పడిన పీకులాటలకు అవకాశం వుండేది కాదు.

"పరిపూర్ణ ప్రాంతాలలో భాషా ప్రాంతాల నిర్ణయంలో కొంత పొరపాటు గాని, అన్యాయంగాని జరగడం స్వాభావికమే. అందుకు విచారించి ప్రయోజనం లేదు. దానిని నివారించేందుకు అల్పసంఖ్యాక భాషాప్రజలకు కొవలసిన సంరక్షణలు కల్పించు అవకాశం మన రాజ్యాంగమే సూచించింది. కాని ఒకభాషకు చెందిన లక్షలాది ప్రజానీకాన్ని మరో భాషా ప్రాంతంలో యేదో ఒక వ్యక్తి చేసిన సూచనపై కలిపివేయడం అన్యాయం. ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధం. ఈ బళ్ళారి ఉప ఎన్నిక ఆంధ్రులకు కలిగిన అన్యాయాన్ని సవరించ గలుగుతుందని ఆశిస్తున్నాము."

"ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ఆంధ్ర ప్రాంతమైన కోలారును మైసూరులో వుంచమని ఫజలాలీ సంఘం సూచిస్తే ఆంధ్రులు ఆందుకు తల వొగ్గడమే బళ్ళారి సమస్య తీవ్రతకు కారణమైనది. కోలారుజిల్లాను ఉదారంగా ఆంధ్రులు పరిత్యజించడంవల్లనే బళ్ళారిపోగొట్టుకోవడం సంభవించింది. దీనినిబట్టి రాజకీయాలలో పుదారం పనికిరాదని ఋజువయింది."

"ఆంధ్రులు ఈ ఉప ఎన్నికల్లో యేర్పడిన సమాదివ కొలాన్ని జారవిడువరని ఆశిస్తూ, యీ సందర్భంలో త్యాగం చేసిన శ్రీ గంగప్పను అభినందిస్తున్నాను. శ్రీ గంగప్పకు ఆంధ్రవాయకులు, అన్నివిధాల తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

బళ్లారి భవితవ్యం

ఉప ఎన్నిక ప్రాముఖ్యం

అనంతపురం, జూన్ 7: తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో పహా బళ్ళారిని ఆంధ్రలో చేర్చవలసిన అవసరం నివారించడమో అనంతపురంజిల్లా ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గ సభ్యుడు శ్రీ ఎమ్. రామచంద్రరావు ఒక ప్రకటన చేశారు. బళ్ళారి ఉప ఎన్నికలో శ్రీ ముండూరి గంగప్పను గెలిపించమని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఉప ఎన్నిక ఫలితాన్ని ప్రజాభిప్రాయంగా పరిగణించి బళ్ళారి భవితవ్యాన్ని నిర్ణయించమని భారత ప్రభుత్వాన్ని ప్రకటనలో అభ్యర్థించారు.

మార్షల్ ప్రభుత్వ రాజీనామా

సింగపూర్, జూన్ 7. సింగపూర్ లో శ్రీ డేవిడ్ మార్షల్ ప్రభుత్వం ఇవాళ రాజీనామా చేసింది. సింగపూరుకు స్వాతంత్ర్యం ఇవ్వడానికి బ్రిటిష్ ప్రభుత్వం నిరాకరించడమే దీనికి కారణం.

విద్యా విధానంలో తెలుగుకు స్థానం

1 వ పేజీ తరువాయి

కేంద్రంలో ఛత్రపతిని భారతీయ తత్వశాస్త్ర ఉన్నతి విద్యాకేంద్రంగా దాన్ని రూపొందించాలి."

"సంస్కృతి భాషాభ్యాసానికి కొవలసిన వన్నీ తక్షణంగా నేర్పుకోంటూ ఇంగ్లీషు, సాంఘిక విజ్ఞానం పాఠ్యాంశాలుగా మాట్రిక్ పైనల్ పరీక్షకు విద్యార్థులను తయారు చేయడానికి వీలుగా ప్రాథమిక విద్యా సెకండరీ పాఠశాలలను వాటిని సంవత్సరాల కిందట సుదరాసు రాష్ట్రప్రభుత్వం సంస్కరించింది. ఈ పద్ధతిలో సంస్కృతి భాషా బోధనకు 13 పిరియడ్లు ఇంగ్లీషుకు 6 పిరియడ్లు వాటుగవధారంనుంచి కేటాయిస్తారు."

"ప్రస్తుత నిబంధనల ప్రకారం ఇటువంటి పద్ధతి అనులలో ఉన్న పాఠశాలల నుంచి మాట్రిక్ పైనల్ పరీక్షలకు హాజరైన కృతకృత్యులయే విద్యార్థులు కళాశాలలో సాంఘికశాస్త్రాలు నేర్చుకోవచ్చు. విద్యాపరిణతి, శిరోమణి పరీక్షలకు చదువవచ్చు.

"ఇటీవల జరిగిన విద్యా సలహాసంఘ సమావేశంలో ఈ విషయం పరిశీలనకు వచ్చింది. సంస్కృతిభాషకు కేటాయించిన పిరియడ్లను ఏ విధంగా సూతిగ్గించకుండా, ఇటువంటి ప్రాచ్య విద్యా సెకండరీ పాఠశాలలనుంచి మాట్రిక్ పైనలు తరగతిలో ఉత్తీర్ణులయ్యే విద్యార్థులు గణితం, లేక సైన్సు గ్రూపులో ఇంటర్మీడియట్ చదవడానికి వినియోగపడే పాఠ్యాంశాల క్రమణికను విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను సంప్రతించి తయారు చేస్తామన్నారు."

రాష్ట్రంలో మొత్తం 13 ప్రాచ్య విద్యా పాఠశాలలు ఉన్నవి వీటిలో కొన్ని ఈ సంవత్సరం అయిదవధారం తరగతి, మరికొన్ని నాలుగవధారం తరగతి ప్రారంభిస్తున్నవి."

"విద్యాపరిణతి, శిరోమణి విద్యార్థులు నేర్చుకోవలసిన పాఠ్యాంశాలలో తెలుగునుకూడా చేర్చవలసిన అవసరాన్ని విశ్వవిద్యాలయం అధికారులకు పచ్చచెప్పడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నారు. పాఠ్యాంశాల నిర్ణాయక సంఘం, అకడెమిక్ కౌన్సిల్‌తో ఈ వ్యవహారాన్ని కదలవేస్తాం."

పాఠశాలల్లో సంస్కృతం

ఈ సంవత్సరం పదకొండు పాఠశాలల్లో సంస్కృతిభాషను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం అనుమతించింది. రాష్ట్రంలోని పదకొండు జిల్లాలలో జిల్లాకొక పాఠశాలలో సంస్కృతాన్ని ప్రవేశపెడతారు.

సంస్థాన ఉన్నతి పాఠశాల (బొబ్బిలి), క్వీన్ మేరీస్ సెకండరీ అండ్ ట్రైనింగ్ పాఠశాల (విశాఖపట్టణం), పురపాలకసంఘ బాలికా పాఠశాల (కాకినాడ), యు. ఎల్. పి. యం. ఉన్నతిపాఠశాల (భీమవరం), లేడీ అంప్రిల్ పాఠశాల (మచిలీపట్టణం), స్టార్ బాలికా ఉన్నతిపాఠశాల (గుంటూరు), బోర్డు ఉన్నతిపాఠశాల (బుచ్చిరెడ్డిపాలెం), బోర్డు ఉన్నతిపాఠశాల (పాకాల), బోర్డు ఉన్నతిపాఠశాల (రాయచోటి), యస్. జె. పి. ఉన్నతి పాఠశాల (గుంతకల్లు), గాంధీ మెమోరియల్ ఉన్నతి పాఠశాల (నందికొట్కూరు) పాఠశాలల్లో ఈ వంద త్సరం సంస్కృతాన్ని బోధిస్తారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 675 ఉన్నతి పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 82 బాలురు పాఠశాలలు, మూడు బాలికా పాఠశాలలో సంస్కృతం నేర్పుతున్నారు. ఇంగువిమిత్తిగా అయ్యే ఖర్చును మూడేళ్లవరకూ ప్రభుత్వం భరిస్తుంది.

ఉపసంఘం: పద్దాలు పెంచే సంకల్పం

ఇంకా యిలా జరుగుతుందని గుండా శ్రీ గోపాలరెడ్డి చెప్పారు. "తెలుగు భాషా ప్రణాళికను తిరిగి వ్రాయాలనికి ఒక సంఘాన్ని త్వరలో నియమిస్తాము. యస్. ఆర్. యల్. సి. బోర్డు నియమించిన ఉపసంఘం ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తున్నది. ఉన్నతి పాఠశాలల్లో తెలుగు భాషాన్ని పటిష్టం చేసేందుకు, కంఠస్థం చేయాల్సిన పద్యభాగాన్ని స్వల్పంగా పెంచటానికి వీరు ఆలోచిస్తున్నారు."

హైదరాబాదు విభజన సెప్టెంబర్లో పూర్తి

రు 2½ కోట్లతో భవన నిర్మాణ కార్యక్రమం: ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, జూన్ 7: హైదరాబాద్ విభజన ప్రక్రియ సర్వం-అంటే నిధులు, స్థలు, ఆస్తులపంపకాలు ఉద్యోగుల పంపిణీలతో సహా సర్వం-వచ్చే సెప్టెంబరు నెలతో పూర్తయిపోతుందని హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు పత్రికా విలేఖరులతో చెప్పారు.

కొత్త రాష్ట్రాలను 1956 అక్టోబరు 1 వ తేదీని స్థాపిస్తారనే అంచనాతోనే కార్యక్రమం సాగిస్తున్నారని శ్రీ రామకృష్ణరావు అన్నారు.

త్వరలో నే హైదరాబాద్, ఆంధ్ర, బొంబాయి, మైసూరు రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులతో ఆంధ్రరాష్ట్రీయ మంత్రి సంఘాలను సెలకోల్పాలని తాము ప్రతిపాదించనున్నట్లు శ్రీ రామకృష్ణరావు తెలిపారు హైదరాబాద్ విభజన కార్యక్రమానికి సంబంధించిన సమస్యలన్నిటినీ చర్చించి ఈ మంత్రి సంఘాలు నిర్ణయించాలని తాము ఉద్దేశం అన్నారు.

ఈ విషయాలపై ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో శ్రీ రామకృష్ణరావు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నారు.

వసతికి రు. 2½ కోట్లు

హైదరాబాద్‌లో సచివాలయం, శాసనసభా భవనం, జనరల్ పోస్టాఫీసు ఉద్యోగులకు నివాసం, శాసనసభ్యుల వసతి మొదలైనవి ఇయ్యవలసిన సకల వసతి సదుపాయాలను గురించి జూన్ 14 వ తేదీని ఆంధ్ర, హైదరాబాద్ మంత్రులు కొందరు, ఇంజనీర్లు హైదరాబాద్‌లో సమావేశమై చర్చిస్తారని కూడా శ్రీరామకృష్ణరావు తెలిపారు.

హైదరాబాదు ప్రభుత్వం ఇది వరకే రు. 2½ కోట్ల ఖర్చుతో చెయ్యదలచిన వసతి కార్యక్రమాన్ని చర్చిస్తారు.

రాజభవనంగా బెరార్ రాకుమారుని భవనం

బెరార్ రాకుమారుడు (నిజాం ప్రథమ పుత్రుడు) ప్రస్తుతం ఉంటున్న "ఖాస్ విస్తా" భవనాన్ని ప్రభుత్వం తీసుకుంటుందని శ్రీ రామకృష్ణారావు తెలిపారు.

కొత్త "ఆంధ్ర ప్రదేశ్" గవర్నరు నివాసానికి దీనిని రాజభవన్‌గా మారుస్తారు.

తుది శాసనసభా సమావేశం

హైదరాబాద్ శాసనసభ తుది సమావేశం జూలై ఆఖరు వారంలో జరుగుతుందని చెప్పారు.

హైదరాబాద్‌లో నీటి పారుదల ప్రాజెక్టులను, ఇతర అభివృద్ధి కేంద్రాలను పరిశీలించడానికి శాసన సభ్యులను ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. ప్యాలస కార్యక్రమం ఒకటే ఏర్పాటు చెయ్యడం కోసం ముఖ్యమంత్రి జూన్ 10 వ తేదీని శాసన సభ్యుల సంఘం ఒక దాన్ని సమావేశ పరుస్తున్నారు మొదటి ప్రణాళికలో సాధించిన కార్యాలను పరిగా పరిశీలించడం అవసరం అని భావించి ముఖ్యమంత్రే స్వయంగా ఇది ఏర్పాటు చేశారు.

సోషలిస్టులో ప్రజా సోషలిస్టులు

వచ్చే ఎన్నికల్లో పొత్తు

పశ్చిమార్జి, జూన్ 7: వచ్చే ఎన్నికల పోటీల్లో డా॥ లోహియా సోషలిస్టు పార్టీతో ప్రజాసోషలిస్టు పార్టీ సహకరించాలని నిర్ణయించింది కార్యదర్శి శ్రీ త్రిలోకసింగ్ ప్రకటించారు.

కాంగ్రెసుతో గట్టిగా పోటీచెయ్యాలని ప్రజాసోషలిస్టుల సంకల్పమట.

శ్రీశైలదేవాలయ పునరుద్ధరణ సంఘం

కర్నూలు, జూన్ 7: శ్రీ శైల దేవాలయ పునరుద్ధరణ సంఘం జులై 2 వ యిక్కడి సమావేశం అవుతుంది. ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్ శ్రీ యస్. సుబ్బరాయుడు శ్రీశైల దేవాలయ పునరుద్ధరణ విషయమై కమిషనర్‌తో సంప్రదించి యివాళ శ్రీశైలం వెళ్లారు.

అప్పుకలపన్ను దర్యాప్తు సంఘ సిఫార్సులు

ఒకేదఫా పన్ను పడవలసిన వస్తువుల సంఖ్య పెంపు

కర్నూలు, జూన్ 7: అమ్మకం పన్ను విషయమై శ్రీ పట్టాభిరామారావు సంఘం చేసిన సిఫార్సులలో, చాలాభాగం ప్రభుత్వం అమోదిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి తెలియజేశారు.

ఈ సంఘ నివేదిక కొద్దిరోజులలో ప్రచురించి, శాసనసభ్యులకు అందజేస్తారు. ప్రభుత్వం, యీ నివేదికపై ప్రాథమిక పరిశీలనపూర్తి చేసి, తాత్కాలికంగా కొన్ని నిర్ణయాలు తీసుకొన్నవి.

ఒకేదఫా (సింగిల్ పాయింట్) అమ్మకం పన్ను విధించదగిన వస్తువుల జాబితాలో, మరికొన్ని వస్తువులను చేర్చాలని, మరికొన్ని వస్తువులపై ఒకసారి అమ్మకం పన్ను విధించవలసి వుంటుంది. యీ సంఘం సిఫార్సులపట్ల తెలిపింది. పన్ను ఎగవేతలేకుండా నిరోధించేందుకు, పరిపాలనా రీత్యా తీసుకోవలసిన కొన్ని చర్యలను కూడా, సూచించినట్లు తెలిసింది.

సిఫార్సులలో, వీటిని అమలు జరపడానికి, ముందుగా శాసనం చేయడం అవసరం అవుతుంది. ఆ సిఫార్సుల నివేదిక ప్రభుత్వం త్వరగా పరిశీలించవలసి ఉంటుందని, ముఖ్యమంత్రి అన్నారు. ఈ సంఘ సిఫార్సులను అనుసరించడం మూలంగా ప్రభుత్వ ఆదాయం ఒక సవత్సరపు నే అతి స్వల్పం అయినా పెల్లుపెంచాగు

ప్రభుత్వం క్రితం నెలలో శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు అధ్యక్షతన, 11 మంది సభ్యులతో, యీ సంఘాన్ని యేర్పాటు చేసింది.

రాష్ట్రాని కొకే ప్రదేశ్ కాంగ్రెస్

హైదరాబాదు ముఖ్యమంత్రి అభిప్రాయం

హైదరాబాదు, జూన్ 7: రాష్ట్రాల పునర్విభజనం అనంతరం కొత్త రాష్ట్రాలకు ఒకో రాష్ట్రానికి ఒక ప్రదేశ్ కాంగ్రెసు ఉండాలని స్థూలంగా కేంద్ర కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించిందని హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు పత్రికా ప్రతినిధులతో అన్నారు.

అంటే తెలంగాణా కు విడిగా ప్రదేశ్ కాంగ్రెసు ఉండదన్న మాటే నా అని విలేఖరులు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి ఇలా జవాబిచ్చారు: కచ్చితంగా యింకా తీయగూడకోలేదు. వారు తెలివితక్కువతనానికు కాంగ్రెసు కార్యవర్గం స్థూలంగా ఒక నిర్ణయం తీసుకుంది."

సమితిలో సభ్యత్వానికి దక్షిణ కొరియా ప్రయత్నం

గా కెమాల, జూన్ 7: బక్కరం పన్ను సమితిలో సభ్యత్వానికి గా కెమాల ప్రయత్నాన్ని ఈయవలసిందిగా ఆదేశ అధ్యక్షుని అమెరికాలో నివసిస్తున్న కొరియా రాయబారి చాంగ్ యాంగ్ కోరారు. ఇదివరలో లాటిన్ అమెరికన్ దేశాలలో పర్యటించానని ఆయన అన్నారు.

సంపాదకునకు లేఖలు

కనిగిరిలో రోడ్లదుస్థితి

ఆర్యా, కనిగిరి పట్టణ రహదార్లు గుర్రమ్మగుండారకు పోవిన కంకర మరూరు రెండు నెలలు నుండి అలాగే పోర్లి ప్రక్కల స్థిరనివాసం ఏర్పరచుకుని వున్నది. అసలే జెమ్మలాటి ఈ రహదారి ప్రక్క కంకరరాళ్లు వుండటం వల్ల బస్సులకు, లారీలకు టాలాయిబ్బందిగా వుంటుంది. ఈ రాళ్లి గుట్టలమీద నుండి నామావశులు పోవుట వల్ల గుట్టలమీద నుండి రహదారిమీదికి గొర్రె పీకట్లో పడిచచ్చేవారికి తగిలి కాళ్ళి చేతులు గాయాలు తగలటం గూడా కద్దు.

ఈ రాళ్ల పందులలో పాములు కనియిరా వుంటాయని ప్రజలు చాలా భయకంపితులౌతున్నారు. అధికారులు వెంటనే మరమ్మతు ఏర్పాటు చేయవలెను.

కనిగిరి: కె. హెచ్. రాధాకృష్ణమూర్తి.

* * *

మార్కాపురం తాలూకాలో వైద్య సౌకర్యాలు

ఆర్యా, మార్కాపురం తాలూకా కర్నూలు జిల్లాలో కెల్ల విస్తీర్ణములోను, జనాభాలోను పెద్దది. ఈ తాలూకా మెత్తిమీద రెండు ప్రభుత్వ ఉచిత ఆసుపత్రులు కలవు. ఒకటి మార్కాపురం లోను, రెండవది ఎర్రగొండపాలెములోను ఉన్నాయి. ఈ ఆసుపత్రులు కూడ బహు చిన్నవి. ఈ తాలూకా ప్రజలు, పెద్ద వ్యాధుల చికిత్సకు, ఆపరేషనులకు గుంటూరో, లేక కర్నూలో పోవలసి యున్నది. బీదజనులు ధన వ్యయమును భరించలేక ఏలాటి చికిత్స లేకయే మరణించటం చూస్తున్నాము. తగిన పరికరములు, ఔషధములు లేక, నిపుణులైన వైద్యులుగూడ నిస్సహాయులై వున్నారు. కనుక మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి, ఒక యమ్. బి. బి. యస్. వైద్యుని నియమించి ఎక్కువ పడుపాయములను, ఔషధములను మంజూరు చేయాలని కోరుతున్నాము.

ఈ తాలూకాలోని త్రిపురాంతకం దూపాడు మొదలయిన చోట్ల కూడా ప్రభుత్వ ఆసుపత్రులను నెలకొల్పకోరుతున్నాము. ఉన్న ఈ రెండు ప్రభుత్వ ఆసుపత్రులు కూడా సరిగా పనిచేయటం లేదు. ప్రస్తుతం ఇక్కడి ఆసుపత్రిలో వున్న వైద్యుని ధర్మవరము నకు బదిలీ చేశారు. ఇప్పటికి సుమారు 20 రోజులనుంచి ఆసుపత్రి సరిగా పని చేయటం లేదు. దినిపిపయమై అడిగే వారెవ్వరూ లేరు. కనుక ప్రభుత్వం తగు చర్యలు తీసికొంటారని ఆశిస్తున్నాం.

మార్కాపురం: జట్రపోలు పౌమిత్రికర్ణ
కార్యదర్శి, తాలూకా,
సంక్షేమసంఘం.

* * *

గుంటూరు - చిలకలూరిపేట బస్సులు

ఆర్యా, చిలకలూరిపేట-గుంటూరు మధ్య రోజుకి 10 బస్సులు నడుస్తున్నవి. ఒంగోలు వరకు వెళ్లే బస్సులు మరో 6 వున్నవి. దూరం 26 మైళ్లు. అయినా మధ్య గ్రామాల ప్రజలకు సరియైన బస్సు సౌకర్యాలు లేవు. దీని మూలంగా గ్రామస్థులు పనులు లేక చాలా అవస్థలు పడుతున్నారు. అంతే గాక ఛార్జీలు అక్రమంగా వసూలు చేయడం కూడా జరుగుతున్నది. అసలు మధ్యలో ఏదయినా పూరికి టిక్కెట్టు అడిగితే యివ్వడమే లేదు. కుటుంబాలతో వెళ్లేవారి అవస్థ వర్ణనాతీతం. సరాసరి టిక్కెట్టు కొని మధ్య పూర్లిల్లో దిగవలసి వస్తున్నది. అధికారులు ప్రజల మొరను నిర్లక్ష్యం చేస్తున్నారు. అక్రమ చార్జీల వసూళ్లు అరికట్టి యథేచ్ఛగా ప్రయాణాలు చేసే అవకాశాలు కలుగజేయ వలసిందిగా కోరుతున్నాము.

చిలకలూరిపేట. కె.ఎస్. రామశర్మ.

* * *

లంక భూములు; కార్మిక సహకార సంఘాలు

ఆర్యా, 1953 గోదావరి వరదల మూలంగా లంక భూములలో అధిక భాగం యిసుక పేటలు వేసింది. నిరుడు అధిక వర్షాలతో పంట నష్టం జరిగింది. దీనితో కౌలు లేబర్ సహకార సంఘాలకు చాలా నష్టం కలిగిందనిశిస్తు ముదరా మంజూరు చేయలేదు. పైగా బాకీలకు మరొక కారణం మూడేళ్లకు పగటు చేలు కట్టడం.

వారం రోజులలో బాకీలు చెల్లించకపోతే సహకార సంఘాలకు లంక భూములు యివ్వమని, వేలం వేస్తామని ప్రభుత్వం తెలిగీరులు పంపింది. ఈ సంఘాలలో హరిజనులు, వెనుకబడిన తెగవారు ఎక్కువగా ఉన్నారు. వారం రోజులలో చెల్లించటం చాలా కష్టం. బాకీలకు హామీలు ఇస్తామన

అల్జీరియా పై నిర్ణయం వాయిదా

శ్రీ మానన్ రాకకోసం నిరీక్షణ

న్యూయార్క్, జూన్ 6:— అల్జీరియా సమస్యను భద్రతా సంఘానికి నివేదించడం విషయమై చేసే నిర్ణయాన్ని ఆసియా ఆఫ్రికా దేశాలు వచ్చే మంగళవారానికి వాయిదా వేశాయి. ఈ మధ్యనే ఫ్రాన్సుతో సంప్రతింపులు జరిపిన శ్రీ వి. కే. కృష్ణ మేనన్ మంగళవారంనాడు యీ రాజ్యాల సమావేశంలో పాల్గొనడానికి వీలుగా ఇలా వాయిదా వేశారు. తత్ఫలితమే యీ సమస్యను భద్రతా సంఘానికి నివేదించాలని ఏడు దేశాల ప్రతినిధులు పేర్కొన్నారు. కాని భారతదేశం, ఫిలిప్పైన్స్, బర్మా, ఎథియోపియా మొదలయిన దేశాలతోందరిపాటు కూడదని వారించాయి. తత్ఫలితంగా ఈ నిర్ణయం వాయిదా పడింది.

జపాన్‌ను కూడా ఆసియా ఆఫ్రికా రాజ్యాల సభ్యుల్లో చేర్చుకొన్నారు. జపాన్‌తో యీ దేశాల సంఖ్య 24 అయింది. ఐక్యరాజ్య సమితిలో జపాన్ సభ్యదేశం కాదు. కాని ఆసియా, ఆఫ్రికా దేశాల సమాఖ్యలో సభ్యత్వం పొందడానికి అది విధిగానూ అర్హురాలని యీ సంఘానికి అధ్యక్షత వహించిన శ్రీలంక ప్రతినిధి శ్రీ గుణవర్ధనే అన్నారు.

అమెరికన్లను రష్యా ఆహ్వానిస్తే

రష్యన్లను అమెరికా ఆహ్వానం చేస్తుంది

వాషింగ్టన్, జూన్ 6: అమెరికా రక్షణ కార్యదర్శి శ్రీ చార్లెస్ విల్సన్‌ను మాస్కోకు రమ్మని సోవియట్ యూనియన్ ఆహ్వానించినట్లయితే, రక్షణ శాఖామంత్రి మార్షల్ జార్జి ఝుకోవ్‌ను అమెరికాకు ఆహ్వానిస్తానని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ప్రకటించారు.

రష్యా ఆహ్వానాన్ని అంగీకరించమని అమెరికా విమాన దళాధిపతి జనరల్ ట్వైనింగ్‌ను తాను ఇచ్చిన అనుమతిని ప్రస్తావించి అమెరికా అధ్యక్షుడు పై విధంగా అన్నారు. ఈ నెలాఖరులో జరిగే సోవియట్ విమాన ప్రదర్శనకు మాస్కోకు రమ్మని అమెరికా విమాన దళాధిపతిని రష్యా ఆహ్వానించింది.

రష్యా విమాన దళోద్యోగి అమెరికా వచ్చినట్లయితే, అక్కడివారు జనరల్ ట్వైనింగ్‌కు ఏ విషయాలనైతే చూపారో, ఆ విషయాలనే అమెరికా కూడా చూపుతుందని అయన అన్నారు. మాకు చేసిన మర్యాదలను, ఆతిథ్యాలను మాస్కోలోనూ సోవియట్ ఉద్యోగికి చేస్తామని కూడా ఆయన స్పష్టం చేశారు.

నేపాల్ ప్రధానికి రష్యా ఆహ్వానం

కాట్మాండు, బీరగంజ్, 6: నేపాల్ సందర్శించవలసిందిగా అధ్యక్షుడు పంపిన ఆహ్వానాన్ని నేపాల్ ప్రధాని శ్రీ టి. పి. కోయిరాలా ప్రగద్ ఆచార్య స్వీకరించారు.

మెట్రో క్రాస్ వర్డ్సు
38 A, హరిపోర్డ్, మదరాసు - 2.
51 వ బహుమతి ఫలితము
1122 / 222122
మా సేవింగ్స్ చిట్ స్కీములో చేరండి.

వనమూలికా తైలము
అకాలమున తలవెంట్రుకలు రాలుట నెరయుట, బట్టతలయగుట, తల తిరుగుట, కండ్లు మంటలెత్తుట మొదలగునవి నివారించి మెదడును చలవదనమిచ్చుటకుగాను అనేక పరమూలికలతో తయారైంది. గ్యారంటీ తప్పనిది. 1 బౌన్సు సీసా రు. 3/- 3 బౌ॥ రు. 5-8-0, 12 బౌ॥ రు. 8/-, సగం వైకం అడ్వాన్సుగా పంపిన ఆర్డర్లు స్వీకరింపబడవు మేనేజరు, కామదేవ ఫార్మసీ, 10 లెట్టిస్ బ్రిడ్జి రోడ్డు, మద్రాసు 20.

లక్షలాది ప్రజలు వాడునది
గుండెమంటకు, పరిష్కారము



కొరియాసుంచి విదేశీసేనలు తొలగాలని కిమ్ విజ్ఞప్తి

తూర్పు ఆసియా శాంతి సభ జరపనందుకు విచారం

న్యూఢిల్లీ, జూన్ 6: కొరియా ఉత్తర, దక్షిణ రాజ్యాలు నత్వరం ఏకీకరణకు ముందు విదేశీసేనలు నిష్క్రమించాలంటూ, ఇంకా అవసరమైన చర్యలను ఉత్తర కొరియా (కమ్యూనిస్టు) ప్రధాని మార్షల్ కిమ్ ఇల్ సుంగ్ వివరించారు.

ఒక భారతి పత్రికా రచయితతో సంభాషణ ప్రశ్నలకి జవాబులిస్తూ శ్రీ కిమ్ ఈ వివరణ చేశారు. శ్రీ కిమ్ వివరించిన తక్షణావసర చర్యలు ఇవి:

1. కొరియాలో యుద్ధవిరామ సంధిని సుస్థిర శాంతి సంధిగా మార్చాలి.
2. ఉత్తర, దక్షిణ కొరియాలనుంచి విదేశీ సేనల్ని నిష్క్రమించాలి
3. ఉభయ ప్రాంతాల్లోనూ సైనిక బలాలను తగ్గించాలి.
4. ఉభయ ప్రాంతాల్లోనూ రాజకీయసక్షాలూ, సాంఘిక సమాజాలూ స్వేచ్ఛగా వ్యవహరించడానికి వీలుగా ప్రజాస్వామ్య విహిత స్వాతంత్ర్యాలను రూఢిగా అమలు జరిపాలి
5. రెండు ప్రాంతాల మధ్య విస్తృత ఆర్థిక సాంస్కృతిక వాణిజ్యాన్ని నిర్వహించాలి.
6. జాతీయత సమస్యను పరిష్కరించడానికి రెండు ప్రాంతాలకూ చెందిన ప్రతినిధులతో శాశ్వత సంఘం ఒకటి నెలకొల్పాలి.

కొరియా శాంతిమార్గంలో విఘ్నం కావడం ఇప్పటికీ కొన్ని దేశాలు, ఇంతవరకూ ఆసియా దేశాల విస్తృత ప్రాతినిధ్యంతో తూర్పుఆసియా శాంతి సభను జరపనివ్వకుండా నివారిస్తున్నాయని ఆరోపించారు. అటువంటి సభ కొరియా సమస్య పరిష్కారానికి తోడ్పడి ఉండేదన్నారు.

కొరియా ఏకీకరణకు గల అవకాశాలేమి ఉన్నాయని ప్రశ్నించగా, శ్రీ కిమ్ ఇలా అన్నారు "విదేశాల జోక్యం లేకుండా, కొరియా ప్రజలే, ప్రజాస్వామ్య విహితంగా సమాలోచనలు జరిపి అంగీకారానికివచ్చి కొరియా ఏకీకరణ సమస్యను పరిష్కరించాలి.

"కొరియా ప్రజలు చేస్తున్న ఈ విజ్ఞప్తిని దక్షిణ కొరియా చెవిని పెట్టి ఉంటే, ఇప్పటికీ ఏనాడో దేశం ఏకమై ఉండేది.

"కాని మా దక్షిణప్రాంత దేశాన్ని ఆక్రమించిన విదేశీయుల ఆజ్ఞలనుశిరసావహిస్తూ, కొరియా ప్రజల విజ్ఞప్తిని దక్షిణ కొరియా అధికారులు పెడచెవిని పెడుతున్నారు."

అయితే కొరియా ప్రజలు యావన్మంది అభీష్టంవలా, శాంతికాముకులైన ప్రపంచ ప్రజలందరి అభీష్టబలంవల్లా కొరియా తప్పకుండా శాంతి మార్గంలో ఏకమై తీరుతుందని శ్రీ కిమ్ తమ దృఢవిశ్వాసం ప్రకటించారు.

అహ్వానిస్తే అమెరికా వెడతాను

మాస్కోలో టిటో ప్రకటన

మాస్కో, జూన్ 6: అమెరికాతో యుగోస్లావియా వ్యవహారాలను చర్చించడానికి వాషింగ్టన్ రావాలని ఆహ్వానిస్తే వెళ్లడానికి తాను సిద్ధమేనని, యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో పాశ్చాత్య పత్రికా ప్రతినిధులతో అన్నారు.

తాము రష్యా దర్శిస్తున్నందువల్ల యుగోస్లావ్ అమెరికా బాంధవ్యాలు కూడా వృద్ధికాగలవని నమ్ముతున్నట్లు శ్రీ టిటో అన్నారు.

రాష్ట్రాల పర్యటనకు ప్రయాణం

మాస్కో, జూన్ 7: యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో సోవియట్ యూనియన్ రాష్ట్రాల పర్యటనకు నిన్నరాత్రి మాస్కో నించి రైలులో బయలుదేరారు.

శ్రీ టిటోతో కలిసి సోవియట్ ప్రధాని శ్రీ బుల్గానిన్, సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ షెపిలోవ్ కూడా వెళ్ళారు.

యుగోస్లావియా, రష్యాలమధ్య వ్యాపారం

బెల్గ్రేడ్, జూన్ 7: యుగోస్లావియా రష్యాలు రెండుకోట్ల డాలర్ల విలువగల వస్తుసామగ్రిని ఈ యేడాది ఆఖరులోగా పరస్పరం ఎగుమతీ దిగుమతీ చేసుకోడానికి ఒక కార్యక్రమంపై సంతకాలు జరిగాయి.

కిందటి జనవరిలో కుదుర్చుకున్న ఒప్పందపత్రికకు అనుగుణంగా జరిగే మూడున్నరకోట్ల డాలరు వ్యాపారంకాక ఇది అదనం అన్నమాట

బీహార్ గవర్నరుగా శ్రీ ప్రకాశ్ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 6: ప్రస్తుత ఉప్పు సత్యాగ్రహ కమిషనరు శ్రీ ప్రకాశ్‌ను బీహార్ గవర్నరుగా నియమించనున్నారు. ఇప్పుడు బీహార్ గవర్నరు శ్రీ ఆర్. డి. పాలేకర్ పదవీకాలం త్వరలో పూర్తి కావచ్చింది.

యుగోస్లావియాకు అమెరికా సహాయం

పునఃపరిశీలించాలని అధ్యక్షునికి ప్రార్థన

వాషింగ్టన్, జూన్ 6: యుగోస్లావియాకు అమెరికా ఇస్తున్న ఆర్థిక సహాయం నంగతి ఈసారి కొత్తగా పరిశీలించవలసి ఉందనీ, అమెరికా యుగోస్లావ్ అధ్యక్షుడు టిటోలు మధ్య సంబంధాలు ఏ ధోరణిలో ఉన్నాయో ఒక పరిధి పెట్టుకోవలసి ఉంటుందనీ అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

శ్రీ ఐసెన్‌హోవర్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తున్న సమయంలోనే పరిణామ కాంగ్రెసు (అమెరికన్ పార్లమెంటు) విదేశీ ఆర్థిక సహాయం పెంచర్సు జరుపుతోంది. రష్యాతో యుగోస్లావియా తిరిగి సంఘర్షణ చేసుకుంటున్నందు వల్ల యుగోస్లావియాకు ఆర్థిక సహాయాన్ని తగ్గించాలని కొందరు కాంగ్రెసు సభ్యులు (ప్రతిపాదిస్తున్నారు.

(శ్రీ టిటోతో రష్యా 1948 లో విరోధం తెచ్చుకుంది.)

శ్రీ టిటో రష్యా సందర్శనాన్ని గురించి ప్రశ్నించగా. "టిటో సంఘటన" పూర్తిగా విఫలమైందని చెప్పలేం అన్నారు.

"మాస్కోలో శ్రీ టిటోపట్ల అంతవిస్తారం జరిగిప్రసేంద లెందుకు ప్రకటిస్తున్నారు? సోవియట్ అధికార ప్రాబల్యాన్ని శ్రీ టిటో ఎదిర్చి నిలబడగలిగినందుకే. తిరిగి శ్రీ టిటోతో సభ్యుత్వం పాదం పెడుతూనికి రష్యన్లు ఎన్నింటకో లోతిలా గ్గ వలసి వచ్చింది" అని శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు.

ఈ సంఘటనలనుబట్టి అయినా ఇంకా ఉపగ్రహరాజ్యాలతో రష్యా తన సంబంధాలను పునస్సమీక్ష చేసుకోడం అవసరమౌతుందన్నారు.

అయినాసరే యుగోస్లావియాకు ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని అమెరికా పునఃపరిశీలించి, అమెరికాకు ఏది ప్రయోజనకరమో విచారించవలసి ఉంది అన్నారు.

అమెరికన్ కాంగ్రెసు విదేశీ ఆర్థిక సహాయాన్ని ప్రతిపాదించిన తీరులో ఆమోదించకపోతే, అది దారుణమే అని శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు. 1941-45 సంవత్సరాల్లో యుద్ధ కార్యక్రమాలను ఎలా నిర్వహించుకుంటూ వచ్చారో, ఇప్పుడు పరస్పర దేశరక్షణ సహాయ కార్యక్రమాలద్వారా శాంతి కార్యక్రమాలను నిర్వహించుకుంటూ రావాలన్నారు.

స్టాలిన్‌ను దూషిస్తూ శ్రీ క్రుశ్చేవ్ చేసిన రహస్యప్రసంగం నియంతృత్వాన్నంతటి స్వరూపాన్నీ భయపెడుతున్నదన్నారు. అయితే సోవియట్ రాజ్యాధికారానికి ఇష్టపడని వ్యక్తుల పట్ల ప్రభుత్వ విధానంలో మార్పు తీసుకురావడానికి ఏమైనా కృషి చేస్తున్నారో లేదో శ్రీ క్రుశ్చేవ్ తెలిపలేదని శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు.

వెనుకపడిన జాతులకు ఇళ్లస్థలాలు

మదరాసు, జూన్ 7: ఆంధ్ర ప్రభుత్వం వెనుకబడ్డ జాతులకు చెందిన బీదలకు నివేశనాలను యివ్వాలని సంకల్పించి ఇందుకనిమిత్తం 1956-57 సంవత్సరానికి ఒక లక్షరూపాయలను కేటాయించారని తెలుస్తున్నది.

పాక్ ప్రధాని రాజీనామా వార్త

అనారోగ్యం కారణం

అంజదాలికి అవకాశం

కరాచీ, జూన్ 6: పాకిస్తాన్ ప్రధానమంత్రి చౌదరీ మహమ్మదాలీ అనారోగ్యం కారణంగా అతి త్వరలోనే రాజీనామా ఇవ్వగలరనీ, వారి స్థానే శ్రీ అంజదాలీ (ప్రస్తుత ఆర్థిక మంత్రి) రిపబ్లికన్ పార్టీ నాయకుడుగా ప్రధాన మంత్రిగా మంత్రివర్గం నాయిందవచ్చనీ "మిల్లత్" అనే ఢాకా పత్రిక ప్రచురించిన వార్తను ఇవాళ కరాచీ పత్రిక "డాన్" ప్రచురించింది.

శ్రీ అంజదాలీని రిపబ్లికన్ పార్టీ పాకిస్తాన్ పార్లమెంటు సభ్యునిగా ఈ వారం ఎన్నుకుంటుంది.

వీరినే పార్లమెంటులో రిపబ్లికన్ పార్టీ నాయకునిగా ఎన్నుకుంటారట. వీరు ప్రధానమంత్రిగా మంత్రివర్గాన్ని నిర్మిస్తారట.

(రిపబ్లికన్ పూర్తిగా పశ్చిమ పాకిస్తాన్ ముఖ్యమంత్రి డా॥ ఖాన్ సాహెబ్ స్థాపించారు.)

శ్రీ అంజదాలీ ప్రస్తుతం కేంద్ర మంత్రివర్గంలో ఆర్థికమంత్రిగా ఉన్నారు.

ఈసారితో ముస్లింలీగ్ ఆఖర్

అనారోగ్యం వల్ల శ్రీ మహమ్మదాలీ ఇంక ప్రధానమంత్రి బాధ్యతభరించలేరని వైద్యులు సలహాఇచ్చినట్లు కూడా "మిల్లత్" పత్రిక తెలియపరిచింది.

ఈ దెబ్బ ముస్లింలీగ్‌కి కేంద్రంలో చావుదెబ్బే అని కరాచీ "డాన్" పత్రిక వ్యాఖ్యానించింది.

శ్రీ మహమ్మదాలీ అప్పుడే రాజీనామా ఇవ్వడానికి నిశ్చయించేశారనీ, దీనితో కేంద్రంలో విపరీత రాజకీయ పరిణామాలు రాగలవనీ "మిల్లత్" పత్రిక వ్రాసింది.

ప్రపంచ కార్మిక సంఘం

అధ్యక్షుడుగా ఇరాన్ ప్రతినిధి ఎన్నిక

జనీవా, జూన్ 6: ఇరాక్ కార్మిక మంత్రి శ్రీ నాజా అంతర్జాతీయ కార్మిక సంఘ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. నేడు ప్రారంభమైన ఈ సంఘ సమావేశంలో 70 దేశాలనుండి 800 మంది ప్రతినిధులు, పరిశీలకులు, సలహాదార్లు పాల్గొన్నారు. ఈయనకు ప్రత్యర్థిగా బర్మా కార్మిక మంత్రి శ్రీ రషీద్‌ను భారత ప్రతినిధి శ్రీ భక్తవత్సలం ప్రతిపాదించారు. ఈ పోటీలో శ్రీ నాజాకు 133 ఓట్లు, శ్రీ రషీద్‌కు 89 ఓట్లు వచ్చాయి. ఇప్పటివరకూ అధ్యక్షుని ఎన్నికకు పోటీ జరగలేదు. సామాన్యంగా ఎవరినో ఒకరిని ఈ స్థానానికి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరుగుతుంది.

ఎన్నిక జరిగినతరువాత శ్రీ నాజాను శ్రీ రషీద్ మొట్టమొదట అభినందించి ఈ సంఘంలో ప్రజాస్వామ్య సంప్రదాయాల నేర్పరచడానికి తాను పోటీ చేశానన్నారు.

ప్రస్తుత సమావేశంలో నిర్బంధ కార్మిక విధానంపై చర్చ అతి ముఖ్య విషయమని నూతన అధ్యక్షుడు శ్రీ నాజా తెలిపారు. ప్రపంచంలో ఈ బెట్టి చాకిరీ నిర్మూలం అయ్యేవరకు అంతర్జాతీయ కార్మిక సంఘం ఆందోళన చేస్తుందని ఆయన అన్నారు.

కార్మికులకు వ్యవసాయం, అభివృద్ధి కార్యక్రమాల్లో శిక్షణ యిచ్చే విధానాలనుకూడా వీరు చర్చిస్తారు.

ఈ సంఘం ఉనికికి ప్రమాదం తెచ్చే విషయాన్ని ప్రస్తావించకుండానే ఈ సంఘం మొదటి రోజు సమావేశం పూర్తి అయిపోయింది. కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులకు, "స్వతంత్ర" దేశాల ప్రతినిధులకు ప్రతి సమావేశంలోనూ ఘర్షణ జరుగుతుంది. ఈ సంఘ నిబంధనలలో పేర్కొన్నట్లు ప్రభుత్వ కార్మిక వర్గాలకు కలుగజేయవలసిన వేరు వేరు పరిహారాలకు కమ్యూనిస్టు దేశాలు తావులేదని 'స్వతంత్ర' దేశాలు ఆరోపించాయి

ఇంతవరకూ అధ్యక్ష స్థానంలో ఉన్న కెనడా ఉపకార్మిక మంత్రి ఆర్థర్ బ్రౌన్ ప్రారంభోపన్యాసం జరిగిన తరువాత నూతన అధ్యక్షుని ఎన్నిక జరిగింది.

లెబనాన్ మంత్రివర్గం రాజీనామా

బెరూట్, జూన్ 6: మార్చి 16 న సంభవించిన భూకంపంవల్ల ధ్వంసమైపోయిన ప్రాంతాల్లో నిర్మాణ కార్యక్రమాలపై వచ్చిన అభిప్రాయభేదాల మూలంగా లెబనాన్ మంత్రివర్గం రాజీనామా ఇచ్చింది మరో మంత్రివర్గం ఏర్పడేవరకూ ప్రస్తుత మంత్రివర్గాన్నే కొనసాగించమని అధ్యక్షులు అర్థించారు. ఉంచి రాజకీయపక్షాల నాయకులతో సంప్రదింపులు అరంభించారు.

మన ఎగుమతులు హెచ్చినవి

1-వ పేజీ 3-వ కాలం తరువాయి

ధాన్యాల దిగుమతి 14 కోట్లు తగ్గింది. అట్లాగే పంచదార దిగుమతులు కూడా తగ్గాయి 22 కోట్లు తగ్గాయి మందులు, వైద్య పరికరాలు, పాలపిట్టాలు, సరుకులు మొదలైనవి అధికంగా దిగుమతి అయినాయి.

వేరుసెనగ, పెసలకూని, అవిసెనూని, ముడిపత్తి ఎగుమతులు అధికమైనాయి వారి ఎగుమతులవల్ల 4 కోట్ల 77 లక్షల రూపాయల ఆదాయం నిరుటికన్నా ఎక్కువ వచ్చింది. అట్లాగే వున్నితివాసీలు, రగ్గులు, కప్పుకు నూలు, ప్రతి సరుకు మొదలైన వాటివల్ల 22 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది.

అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ, ఆస్ట్రేలియా, కెనడా, పాకిస్తాన్, కెన్యా, జపాను, ఫ్రాన్సు, శ్రీ లంకల నుంచి దిగుమతులు అధికమైనాయి ఈజిప్టు, ఇటలీ, బర్మా, బ్రహ్మన్ ద్వీపాలు, పోర్టో అలెగ్రియా, మొదలైన దేశాలనుంచి తగ్గాయి.

1955 మన ఎగుమతులలో 100 కి 48 వంతులు అమెరికా, బ్రిటన్ 5 లక్షపట్టాయి. అమెరికా, ఆస్ట్రేలియా, జపాను, నెదర్‌లాండ్సు, పశ్చిమ జర్మనీలకు మన ఎగుమతులు పెరిగాయి. బర్మా, బ్రిటన్, పాకిస్తాన్ కెన్యా మొదలైన దేశాలకు మన ఎగుమతులు తగ్గినా, ఈ పై దేశాలకు అధికం కావడంవల్ల నష్టం ఏమీ కన్పించలేదు. చైనా, రష్యా, యుగోస్లావియా, పోలండు, హంగరీ, రుమేనియా మొదలైన కమ్యూనిస్టు దేశాలకుకూడా మన ఎగుమతులు పెరిగాయి:

ఈ 1955 లో డాలర్ దేశాలనుంచి మనం 99 కోట్ల రూపాయల సరుకు దిగుమతి చేసుకున్నాము. ఇది మన దిగుమతుల మొత్తంలో 15% ఈ దిగుమతి చేసుకున్న సరుకుల్లో రసాయన ద్రవ్యాలు, నూనెలు, యంత్రాలు, ఓషధులు, మందులు, ఖనిజాలు ముఖ్యమైనవి. స్టెర్లింగు ప్రాంతంనుంచి మనం 546 కోట్లదాకా సరుకు తెప్పించుకున్నాము. ఇది మన దిగుమతుల మొత్తంలో 85%

డాలర్ ప్రాంతానికి మన ఎగుమతులు పూర్వం కన్నా 7 కోట్లు పెరిగాయి 116 కోట్ల రూపాయల సరుకును ఈ 1955 లో ఎగుమతి చేశాము. ఇది మన ఎగుమతుల్లో మొత్తంలో 19 %. ఈ ఎగుమతి అయిన ముఖ్యమైన సరుకులు జీడిపప్పు, మసాలా దినుసులు, తేయాకు, పొగాకు, మైకా, లక్క, మాంగనీసు, నూనెలు, నూనెగింజలు, ముడి వున్ని, నార, నూలు, నూలు సరుకులు.

స్టెర్లింగు ప్రాంతానికి మన ఎగుమతులలో 80% పాకా పెల్లాయి. డాలర్ ప్రాంతం వ్యాపార పరిశీలనం మనకు అనుకూలంగానే వుంది.

ప్రభుత్వం ఎగుమతి, దిగుమతి లైసెన్సులు ఇవ్వడంలో ఉదారంగా వ్యవహరిస్తున్నది. 1954-55 సంవత్సరాలలో వచ్చిన అన్ని లైసెన్సు అభ్యర్థనలను సకాలంలో మంజూరుచేసింది దిగుమతి లైసెన్సు విషయంలో 550 దరఖాస్తులు మాత్రం మిగిలివున్నాయి. 1955 జులై డిసెంబర్ మధ్య లైసెన్సుల కోసం 188890 దరఖాస్తులు వచ్చారు.

విదేశాలలో ఆర్థిక శాఖోద్యోగి పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 6: ఆర్థిక శాఖ సమిష్టి కార్యదర్శి శ్రీ బి. కే. నెహ్రూ వివిధ దేశాలలోని ప్రభుత్వాలతోను బ్యాంకులతోను, ఇతర ఆర్థిక వ్యవస్థలతోను మంతనాలు సాగించేనిమిత్తం బయలుదేరి వెడుతున్నారు. ఈ సందర్భంలో ఈయన బ్రిటన్ స్విట్జర్‌లాండు ఫ్రాన్సు, హాలండ్ జర్మనీలలో పర్యటిస్తారు.

ఫ్రాన్సులోను, స్విట్జర్‌లాండులోను ఈయన ఆర్థిక వివరాలను పరిశీలిస్తారు. హాలండు, జర్మనీలలో ఎగుమతి పరపతులను గూర్చి విచారిస్తారు.

బ్రిటన్‌లో దుర్గాపూర్ ఉక్కు మిల్లుకు అక్కడివారు ఇస్తామంటున్న అప్పుపనియం మాట్లాడుతారు. ఈ మిల్లుకు బ్రిటన్ నుంచి దాదాపు £00 లక్షల పౌనుల సరుకు రావలసి వుంది.

పాఠశాలలను ప్రభుత్వమే నిర్వహించాలి

1 వ పేజీ 8 వ కాలం తరువాయి

సంఘ అధ్యక్షులు శ్రీ గోపరాజు రామచంద్రరావు, మంత్రికి సన్మానపత్రం సమర్పించారు. అందులో, ఉపాధ్యాయుల వేతనాలు హెచ్చించాలని, ప్రాథమిక విద్యా నిర్వహణ ప్రభుత్వమే స్వీకరించాలని కోరారు.

మంత్రి శ్రీ సంజీవయ్య, యిందుకు సమాధానమిస్తూ, ప్రాథమికోపాధ్యాయుల జీతాలు పెంచడానికి, ఎవరికీ ఎట్టి అభ్యంతరం లేదని, కేంద్రప్రభుత్వము వారుకూడా వ్రద్ధిలో సుకొని, రాష్ట్రప్రభుత్వాలకు ఆర్థిక సహాయం యివ్వడానికి పూనుకొన్నందున, యిక ముందు, యీ విషయంలో, గట్టి కృషి జరుగగలదని ఆశించవచ్చునని చెప్పారు.

శాసనసభ్యులు శ్రీ తెల్లాకుల బాలయ్య, శ్రీ పేడూరి నాగేశ్వరరావు, ఎలమంచిలి నాగేశ్వరరావు, పిండిపూరి రాజగోపాలరావు, రాళ్ళబండి హనుమయ్య ఉపాధ్యాయుల కష్టనష్టాలను గురించి మాట్లాడారు.

ఇండొనీషియా ప్రధానికి రష్యా ఆహ్వానం

జకార్తా, జూన్ 6. సోవియట్ యూనియన్ రావలసిందిగా ప్రధాని బుల్గానిన్ పంపిన ఆహ్వానాన్ని ఇండొనీషియా ప్రధాని శ్రీ అలీశాస్త్రి మిడ్డో స్వీకరించారు.

ఈ యేడాది ఇండొనీషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో రష్యా పర్యటించి వచ్చిన తరవాత ప్రధాని శ్రీ శాస్త్రి మిడ్డోతో ఇదేతారు.

శ్రీ మీర్జా అఫ్గనిస్తాన్ పర్యటన

కరాచీ, జూన్ 6: ఈనెల 18 నుండి 23 తేదీవరకు పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఇస్కందర్ మీర్జా అఫ్గనిస్తాన్‌లో పర్యటిస్తారని ఒక ప్రభుత్వోద్యోగి వెల్లడించారు. ఈయన అఫ్గన్ రాజు జహీర్ షా కరాచీకి ఆహ్వానించవచ్చునని తెలుస్తోంది బాగ్దాదు మొదలైన ఒప్పందదేశాల్లో అఫ్గన్ స్థానాన్ని చేపట్టటం చేయలేకపోయినా ఆదేశం రష్యాపై మొగ్గకుండా తటస్థంగా సైనా ఉండాలని పశ్చిమ రాజ్యాలు భావిస్తున్నాయి. ఇందుకు శ్రీ మీర్జా పర్యటన సహాయకారి కాగలదని అనుకుంటున్నారు.

బ్రిటిష్ అధికారులతో శ్రీ మేనన్ సంప్రదింపులు

లండన్, జూన్ 6 : భారత ప్రభుత్వ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ నేడు బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి శ్రీ లాయిడ్‌తో అంతర్జాతీయ వ్యవహారాలను గురించి అంతరంగికంగా సంప్రదింపులు జరిపారు. నిన్నరాత్రి పారిస్ నుండి శ్రీ మేనన్ ఇక్కడకు వచ్చారు. ఈయన బ్రిటిషు రక్షణశాఖా మంత్రి సర్ వాలర్ మాంక్టన్‌తో కూడా మాట్లాడారు. రేపు కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శిని ఈయన కలుసుకొంటారు. ఈ నెల 27 వ ప్రారంభ మయ్యే కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి సంబంధించిన విషయాలను చర్చిస్తారని తెలుస్తోంది.

ఐక్యరాజ్య సమితి భద్రతా కార్యక్షేత్రం సంఘం సమావేశంలో పాల్గొనడానికి ఈయన ప్రతివారంనాడు న్యూయార్కు బయలు దేరుతారు.

సమితి కార్యాలయంలో ఒక బేడద

న్యూయార్కు, జూన్ 6: ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో బాంబు పెట్టడానికి ఆలోచిస్తున్నామని ఒక టెలిఫోన్ వార్త అందడంతో, కార్యాలయ రక్షణ సిబ్బందిని రెట్టింపు చేశారు. అయితే ఈ టెలిఫోన్ చేసింది ఎవరో తెలియలేదు.

ప్రెస్ విమానదళోద్యమ కార్యకర్తలు సమితి ప్రధాన కార్యస్థానంలో బాంబు పెట్టాలని ఆలోచించారని ఈ వార్త తెలిపింది.

చిన్నిండ్రకొలనులో హరిజన దినోత్సవం

తాడేపల్లిగూడెం, జూన్ 6: చిన్నిండ్రకొలను గ్రామంలో హరిజన దినోత్సవం జరిగింది. శ్రీ మూర్తిరాజు అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ పల్లా రామచంద్రరావు హరిజనులు స్వయంకృషిద్వారా తమ స్థితిగతులను బాగుచేసుకోవాలని కోరారు. శ్రీమతి పిల్లలమర్రి భ్రమరాంబ హరిజన స్త్రీలు తమ గృహాలు, పరిసరాలు, పరిశుభ్రంగా వుంచడం నేర్చుకోవాలన్నారు. పిల్లలను విద్యావంతులు చేయాలని కోరారు. అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వసహాయాన్ని హరిజనులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

ప్రపంచ బ్యాంకుకు భారతీయులదరఖాస్తులు

హైదరాబాదు, జూన్ 6: ఇద్దరు భారతీయులు ప్రపంచ బ్యాంకుకు అప్పులనిమిత్తం దరఖాస్తులు పెట్టారని ఈ బ్యాంకు ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ థామస్ విల్లడించారు. వీరిరువురూ కోరిన అప్పు మొత్తం దాదాపు 80 వేల డాలర్లు ఉంటుందని ఆయన చెప్పారు. మిగిలిన వివరాలను చెప్పడానికి ఆయన నిరాకరించారు.

ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న రైల్వే నిపుణుల సంఘంతో సంప్రదింపులు జరిపే నిమిత్తం వీరు నిన్న ఇక్కడకు వచ్చారు. ఈ దేశానికి అధికంగా యిచ్చే అప్పుల గురించి ఈ ప్రతినిధివర్గం వివరాలను సేకరిస్తోంది.

ఆంధ్రపత్రిక
సచిత్ర వారపత్రిక
13-6-56 బుధవారం
60 పేజీలు వెల 4 అణాలు
ఈ వారం మధ్యపుటలలో:
ఛాయా చిత్రం
"పాపకనుల పసిడికలలు"
చిత్రాలు: అంజలీదేవి, కుమారి నందా, మరికొన్ని సినిమా ఫోటోలు. బాజన్న కొండ విహారాల దృశ్యాలు, ఆరాధన (రేఖా చిత్రం), తథాగత నిర్వాణం (రేఖాచిత్రం), వగైరా.
కథ సుఖాంతమే — 'జ్యేష్ఠ'
పథేర్ పాంచాలీ (సీరియల్) — పి. శే విభూతిభూషణ్ బెనర్జీ
తుదిపీడుకోలు — (ప్రాచీన గాథాలహరి) పి. గణపతిశాస్త్రి
సరికిసరి — పంతుల కృష్ణారావు
అరుణవలయం (డిటెక్టివ్ సీరియల్) — ఎడ్గార్ వాలెస్
వియ్యం తీర్చినకయ్యం — జి. రామకృష్ణ
మృత్యుంజయుడు — 'విరించి'
సాగరగర్భంలో సాహసయాత్ర (బాలసాహితి సీరియల్) — జూల్స్ వెర్న్
ఇంకా వనితాలోకం, బాలసాహితి, సినీరూ వగైరా.

త్రివిధ ముప్పైన చర్యలు!
మీపళ్లను ఎక్కువ భద్రంగా రక్షిస్తుంది!
మీ పళ్లకు బాదలేకుండా చేసుకోడానికి మీరు నిజంగా మంచి టూత్‌బ్రష్—కాల్గేట్‌వారు తయారు చేసిన వైలాన్ టూత్‌బ్రష్ వాడండి! అది భద్రంగా మీ పళ్లను రక్షించగలగడానికి కారణాలు—
• త్రివిధములైన చర్యలు—కుదుళ్లకుపోయి శుభ్రంగా చేసి, చిగుళ్లను గట్టిపరుస్తుంది.
• అది నీలువేయబడివున్న ప్లాస్టిక్ గొట్టములో ఆరోగ్య ప్రదంగా వుంటుంది.
• పళ్లను లోపల, వెలుపల బాగా తేలికగా శుభ్రపరచగలదు.
• మృదువుగా మెరుగు పెట్టుతుంది... సున్నితమైన ఎనామెల్‌ను ఎగుర గొట్టద



తురాట్వాడానుంచి ఒక రైతులబృందం ముఖ్యమంత్రి డా॥ రామకృష్ణరావును గతవారం కలుసుకున్నారు. ముఖ్యమంత్రి వారికి పంచవర్షప్రణాళికను వివరిస్తున్నారు.

మహారాష్ట్ర కిసాన్ యూనియన్ తరఫున డా॥ రామకృష్ణరావు, శ్రీ ఇందూ, డా॥ మేల్కోటే, శ్రీ మొహమ్మద్ నవాజ్ ముందర్లైనవారు.



సుంకేనవారిపాలెం (గుంటూరుజిల్లా)లో మంత్రి శ్రీ ఓబులరెడ్డి గతవారం ఒకబహిరంగసభలో ఉపన్యసించారు.



తేనాలి బహిరంగసభలో జూన్ 1 న శ్రీ ఓబులరెడ్డి ప్రసంగించారు.



యులవర్రు (గుంటూరుజిల్లా)వద్ద గుళ్లపల్లి కాలవ వంతెనకు గతవారం శ్రీ ఓబులరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. బొంబాయి అఖిలభారత కాంగ్రెసు సమావేశంలో (జూన్ 4 న) గోవా దియ్యూదామన్‌ల స్వాతంత్ర్యమహా పథకూడా జరిగింది. శ్రీ నెహ్రూ ప్రసంగించారు.



భారతి ఆర్థిక విచారణ సంఘం జూన్ 4 న ఢిల్లీలో మొదటిసారిగా సమావేశం అయింది. అధ్యక్షుడు శ్రీ కె. సంతానం, ఎడమప్రక్కన వ్యా॥ శ్రీ యల్. యన్. మిశ్ర, శ్రీ యం. ఎ. రంగాచారి. కుడిప్రక్కన శ్రీ ఉజ్జల్ సింగ్, డా॥ వి. యన్. గంగూలీ.



రాజమండ్రిలో పుష్కరాలలో ఆంధ్రదేశం నలుమూలలనుంచి బందోబస్తు నిమిత్తం వచ్చిన పోలీసులు.

వ్యవసాయశాఖమంత్రి శ్రీ కందుల ఓబులరెడ్డి తేనాలిలో ఈదర రాఘవయ్యగారి తేనె పరిశ్రమను చూశారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ జి. వెంకటశాస్త్రి రాణి ఈగల చరిత్రను వివరిస్తున్నారు.

కుమారి విజయలక్ష్మి స్థానిక కేవలు విద్యార్థిని—సంప్రదాయ ప్రదర్శిక నాటకాలలో పటించి అనేకుల మన్ననలను అందుకున్నది. ప్రసిద్ధ పటేనుజి శ్రీమతి పూర్ణిమ కుమార్తె.

తిరుపతికి అనంతశయనం రాక

తిరుపతి, జూన్ 6: లోక్‌సభ అధ్యక్షుడు శ్రీ అనంతశయనం అయ్యంగారు సభాపతిగా ఎన్నికైనతరువాత మొదటిసారిగా యిక్కడకు వచ్చారు. రేపటి నుంచి సేవనివద్ద పంచాయితీ అధ్యక్షుడు శ్రీ టి. ఖాదర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఆర్. పురుషోత్తం, తదితర ప్రముఖులు స్వాగతమిచ్చారు.

అక్కడ నుంచి కారులో యిక్కడకు వచ్చారు. పురపాలకసంఘ అధ్యక్షుడు శ్రీ పి. యస్. రామయ్య, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ యం. యల్. భాగవన్, తదితర ప్రముఖులు, శాసనసభ్యులు స్వాగతమిచ్చారు. 9 వ తేదీ వరకు యిక్కడ వుండి తిరువాతి యీ నియోజకవర్గంలో పర్యటిస్తారు.

విద్యుదుత్పాదనకు అత్యాధునిక పద్ధతి

కోట్లాపద్దప్రారంభం

చండీగఢ్, జూన్ 7: దూరంనుంచి యంత్రాలు నడిపి నిర్వహించే పద్ధతిని కోట్లవద్ద విద్యుదుత్పాదక యంత్రాలకి ప్రవేశపెట్టారు.

తూర్పు ఆసియా అంతటా అత్యంతాధునిక మైన ఈ పద్ధతి అనుసరించడానికి ఇదే మొదలు.

అరుమైల్లలో ఉన్న గంగూవాల్ విద్యుదుత్పత్తి కేంద్రంనుంచి, కోట్లవద్ద కల 24 వేల కిలోవాట్లు విద్యుత్తు ఉత్పత్తిచెయ్యగల రెండు విద్యుదుత్పత్తి కేంద్రాలను నడుపుతారు.

ఈ నూతన్ని విధానానికి నీటిపారుదల మంత్రి శ్రీ పంత్ ఇవాళ ప్రారంభోత్సవం జరిపారు.

కోట్లా కేంద్రం భాక్రా - నంగాల్ ప్రాజెక్టులోది.

కర్నూలులో పోటీ లేకుండా పరోక్ష ఎన్నిక

కర్నూలు, జూన్ 7: శ్రీ పి. వి. అహమ్మద్ అధ్యక్షత్వాన్ని ఉపసంహరించుకోవడంతో 19 వ వార్డునుండి శ్రీ పయ్యావర్ అహమద్ ఖాన్ పోటీ లేకుండా ఎన్నికయ్యారు. దీనితో వోటీ లేకుండా ఎనిమిదిమంది ఎన్నికయ్యారు. తిక్కి వ 24 స్థానాలకు ఎన్నిక జరగవలసింది.

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 7:

నెండి	170-6-0
బంగారం	102-11-0
పసరకు	66-10-0
పేలవేసిన విత్తులు	33-2-0
ఆముదపు విత్తులు	30-10-0
ఆలివ్ నూనె	18-2-0
ఆముదం విత్తులు	27-4-0
పేలవేసిన నూనె	17-12-0
సెనగ విత్తులు	20-0-0

అనేకచోట్ల ఉష్ణోగ్రత

మద్రాసు, జూన్ 7. విశాఖపట్నం శ్రీకాకుళం, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో 9 వ తేదీ ఉదయంలోగా అక్కడక్కడ వర్షాలు పడతాయి. ఈ లోపలగా అనేకచోట్ల ఉష్ణం ఉంటుంది.

కళింగపట్నం	—	96	88
నెల్లూరు	—	103	88
కాకినాడ	—	104	85
బందరు	—	102	85
కలూరు	—	103	84
కడపలో	—	104	84
ఒంగోలు	—	102	87
రేణిగుంట	—	101	84
విశాఖపట్నం	—	106	86
అనంతపురం	—	95	76
మచిలీపట్నం	—	91	70
కడప	—	99	81
కర్నూలు	—	96	77
హైదరాబాదు	—	95	77
బెంగుళూరు	—	88	67
బళారి	—	92	76
న్యూఢిల్లీ	—	103	88

నగరంలో ఎండవేడిమి

అత్యధికోష్ణం	101 డిగ్రీలు
అల్పోష్ణం	80

రాత్రిలోగా తుంపరలు పడవచ్చు.

అత్తిలి పంచాయతీ సిబ్బంది

నివాస గృహాలకి ప్రారంభం

అత్తిలి, జూన్ 7: గ్రామ పంచాయతీ బోర్డులో పనిచేసే తక్కువ ఆదాయపు సిబ్బంది నివాసగృహాలకి శ్రీ అన్నే వేణుగోపాలరావు యీ నెల 4 న ప్రారంభించేశారు. దీనికి రూ. 500 ఖర్చయింది భారతప్రభుత్వం రూ. 800 బహుమతి యిచ్చింది.

ఈ సందర్భంలో శ్రీ పి. వి. రామరాజు ప్రభృతులు బహిరంగ సభనిర్వహించి ప్రసంగించారు. శ్రీ వి. బాపన్న అతిథులను సత్కరించారు.

ఎర్రబాలెంలో అగ్నిప్రమాదం

మంగళగిరి, జూన్ 6 ఎర్రబాలెం గ్రామంలో నిన్న అయిగు యిందు, నాలుగు గడ్డివాములు భస్మీభవించాయి. గుంటూరునుంచి అగ్నిమాపక దళం వచ్చి మంటలను చల్లార్చగా 2 వ యింట్లో ధనంతోపాటు కొంత బంగారంగూడా దగ్ధమైపోయింది.

రేపేంద్రవాడు హరిజన వసతి గృహం

రేపేంద్రపాడు, జూన్ 6. ఒక్కడి హరిజన విద్యార్థుల వసతి గృహంలో చేరదలచి యిరువై నలుగురు విద్యార్థులు, యీ నెల 15 వ తేదీలోపుగా అచ్చుదరఖాస్తు ఫారములు తెప్పించుకొని పూరించి పంపుకోవాలని, యిందు హరిజన విద్యార్థులకే గాక యితర వెనుకబడిన జాతుల విద్యార్థులకు కూడా ప్రవేశార్హత ఉన్నదని, కార్యదర్శి శ్రీ కేసుల రామానాయుడు తెలియజేస్తున్నారు.

మహబూబ్ నగరం హిందీ ప్రచారసంస్థ

మహబూబ్ నగర్, జూన్ 7: హైదరాబాదు హిందీ ప్రచారసభ ఆధ్వర్యాన మహబూబ్‌నగర్ హిందీ భవనానికి ఈ నెల 10 న అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ ప్రారంభోత్సవం చేస్తారు. ఈ భవనానికి ఫిబ్రవరినెలలో ముఖ్యమంత్రి డాక్టరు బూర్గుల రామకృష్ణరావు శంకుస్థాపన జరిపారు. తెలంగాణాలో ఇంకా బాగా హిందీ ప్రచారం చెయ్యడానికి ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు.



అంధ్ర ఏజెంట్లు: M/S. పి. ఆర్. ట్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ.



Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St. Madras. 1. Editor S. Sambhu Prasad.